ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 10, ఆగష్టు 2022 16 పేజీలు

# అంబరాన్నంటేలా వజ్రోత్సవ వేడుకలు

## 14 రోజుల వేడుకలకు సర్వం సిద్ధం

## ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 9

ప్రజల ఆనందోత్సహాలతో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంబరాలు అంబరాన్ని తాకాలని, 14 రోజుల వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ పిలుపునిచ్చారు.



2లో...

ఉపనదులతో..

# ఉపద్రవం

మళ్లీ ఉప్పొంగిన గోదారి

నేడు 50 అడుగులు దాటే అవకాశం

2లో..

గత నెల రోజులుగా వానలు దంచికొడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు గోదావరి నది ఎగువభాగంలో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం 36 అడుగుల వద్ద ప్రవహించిన గోదావరి వరద ప్రవాహం మంగళవారం ఉదయం నుండి గంటగంటకు ఉగ్రరూపం దాలుస్తూ సాయంత్రం 4 గంటలకు 43 అడుగులకు చేరుకుంది. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తూ వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ఎగువ ప్రాంతాలకు తరలించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వాగులు, దాటేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

భద్రాచలం, ప్రభాతవార్త

- మంగళవారం అర్ధ రాత్రి 12 గంటలకు 47.40 అడుగుల వద్ద ఉధృతి
- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- దిగువకు సుమారు 11 లక్షల క్యూసెక్కుల నీరు
- మరోమారు ముప్పు తప్పదా?
- ఉప్పొంగుతున్న గోదావరి ఉపనదులు
- వరద బాధితులపై మరో ఉపద్రవం
- అనేక గ్రామాలకు తెగిన సంబంధాలు
- జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్ అనుదీప్



ఖమ్మం ప్రభాతవార్త : గత మూడేళ్లుగా రైతుల్లో కన్నీళ్లు కళ్లలోనే కరిగిపోతున్నాయి. కర్షకులు ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటకు ఫలితం రాకుండానే కన్నీళ్లు చవిచూస్తున్నారు. కర్షకుల కష్టం వర్షార్పణం అవుతుండగా, మరోవైపు దళారులచేతిలో దగాకు గురికావాల్సి వస్తుంది. ప్రకృతి విలయతాండవానికి ఆదిలోనే నష్టాన్ని చవిచూడాల్సివస్తుంది. ఖరీఫ్ కాలం ఆరంభం నుంచే అన్నదాతకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. రైతుకు దెబ్బమీ దెబ్బ పడుతూనే ఉంది. ప్రకృతి సహకరించక ఒకవైపు... పండిన పంటకు గిట్టుబాటు ధర లేక మరోవైపు రైతన్న తీవ్ర మనోవేదనకు గురౌతున్నాడు.



2లో..

# కర్షకుల కష్టం వర్షార్పణం

- ఏడాదికేడాదీ కుంగిపోతున్న రైతాంగం
- తెగుళ్లు ఓ వైపు ప్రకృతి ప్రకోపం మరోవైపు
- గత మూడేళ్లుగా కన్నీళ్లు పెడుతున్న రైతన్నలు



2లో...

బీజేపీ వాళ్లు..

# గాడ్సే వారసులు

- వారు స్వాతంత్ర్య ప్రచార పోరాటానికి ఆర్భాటపడటం విడ్డూరం
- విచారణ పేరిట సోనియా, రాహుల్ వేధిస్తున్న బిజేపికి దేశ ప్రజలు బుద్ధి చెబుతారు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- కూసుమంచిలో ఆజాదీకా గౌరవ్ యాత్ర ప్రారంభం

కూసుమంచి ఆగస్టు 9 ప్రభాతవార్త

స్వాతంత్ర్య ఉద్యమ ఆలోచనలను ప్రజలకు తెలియజేయడానికి ఇతర దేశస్తుల మద్దతు కూడగట్టడానికి ఆనాడు నెహ్రూ స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రిక కార్యాలయానికి బిజేపీ తాళాలు వేయించటం స్వాతంత్ర్య సంగ్రామాన్ని అవమానించటమేనని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కూసుమంచి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆజాదీకా గౌరవ్ యాత్రను మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌తో కలిసి

# ఉప నదులతో ఉపద్రవం

**(మొదటి పేజీ తరువాయి..)**

అదేవిధంగా జిల్లా యంత్రంగాన్ని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు గోదావరి పరివాహక ప్రాంతాల్లో గస్తీ నిర్వహించి సంసిద్ధతగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే భద్రాచలం వద్ద గోదావరి రాత్రి 9 గంటలకు 46 అడుగులకు చేరుకుని ప్రవాహిస్తుంది. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, మేడిగడ్డ, లక్ష్మీబ్యారేజ్ నుండి భారీ స్థాయిలో వరద నీరు వస్తుందని దీని వలన బుధవారం ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి చివరి ప్రమాద హెచ్చరిక (53 అడుగులు) దాటి ప్రవహించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. హైద్రాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించిన వాతావరణ వివరాలు ప్రకారం నేడు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేయడంతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే వాతావరణ శాఖ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత తీవ్రంగా బలపడి ఒడిస్సా, ఉత్తరాంధ్ర తీరంవైపు ఉందని, దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. అదేవిధంగా తెలంగాణలో అదిలాబాద్, కొమరంభీంఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలకు రెడ్ ఎలర్ట్ జారీ చేయగా నిజమాబాద్, రాజన్న సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, సిద్దిపేట, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, సంఘారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరంజ్ ఎలర్ట్ జారీ చేసింది. దీంతో పాటు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, హైద్రాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, నారాయణరావుపేట్ జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ జారీ చేసింది. గోదావరి ఎగువ ప్రాంతాలలో రెడ్, ఆరెంజ్ ఎలర్ట్‌లు ప్రకటించడంతో భారీ వర్షాలు కురుస్తాయని, దీనితో గోదావరి మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే గత నెలలో వచ్చిన గోదావరి భారీ వరదలకు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలు దక్కించుకున్న ప్రజలు ఆ విషాదం నుండి తేరుకొనకముందే మరొక ముప్పు ముంచుకొస్తుందని తెలియడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గోదావరి ఎగువ ప్రాంతమైన కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద మంగళవారం రాత్రి 8 గంటలకు 96.60 మీటర్ల ఎత్తులో నీటి మట్టంతో ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండగా అట్టి ప్రాజెక్టు నుండి 85 గేట్లను ఎత్తి 7,30,510 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా పేరూరు వద్ద గోదావరి 14.490 మీటర్ల ఎత్తులో గోదావరి వరద ప్రవహిస్తుండడంతో అనేక గ్రామాలకు రవాణా సౌకర్యాలు తెగిపోయాయి. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్ నుండి వాజేడు రహదారులు నీటి ప్రవాహంతో నిలిచిపోయాయి. దీనికి తోడు గోదావరి ఉపనది అయిన తాలిపేరు ప్రాజెక్టు ప్రమాద స్థాయిని మించి ప్రవహించడంతో 6 గేట్లను తెరిచి 24,809 క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి విడుదల చేశారు. దీంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. దీనికి తోడు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు శబరి నది ఉప్పొంగడంతో ముంపు మండలాలైన వి.ఆర్.పురం, చింతూరు మండలంలో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శబరిపోటుతో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నెమ్మదించడంతో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని సెంట్రల్ వాటర్ కమీషన్ అధికారులు తెలియజేస్తున్నారు.

**–ఇప్పటికి తేరుకోని వరద బాధితులపై మరో ఉపద్రవం ..**

గత నెల 7వ తారీఖు నుండి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం చోటుచేసుకుంది. గత నెలలో వచ్చిన వరదలతో భద్రాచలం డివిజన్‌లోని 7 మండలాలతో పాటు ముంపు మండలాలైన 7 మండలాలోని ప్రజలు సర్వం కోల్పోయి ప్రాణాలతో బయటపడ్డారు. జరిగిన సంఘటనలను గుర్తుతెచ్చుకుంటూ మనో ధైర్యం కోల్పోయి బిక్కుబిక్కుమంటూ అధైర్యంతో బతుకుతున్నారు. కంటి మీద కునుకు లేకుండా బతుకుతున్న వీరికి మరోసారి గోదావరి ఉగ్రరూపం దాల్చనుందని బుధవారం ఉదయానికి 55 అడుగులకు చేరువలో గోదావరి వస్తుందని కలెక్టర్ ఆదేశాలతో ఒక్కసారిగా వీరిలో అలజడి చోటుచేసుకుంది. ఇప్పటికి అనేక గ్రామాల ప్రజలు ఆ గ్రామాలను విడిచి వరదలకు దూరంగా ఉండే గ్రామాలలోను, పట్టణాల్లోను, గదులు అద్దెకు తీసుకుని తలదాచుకుంటున్నారు. పోయిన నెలలో వచ్చిన వరదల్లో భద్రాచలం డివిజన్‌లో భద్రాచలంతో పాటు మణుగూరు, బూర్గంపహాడ్ వంటి పట్టణాలతో 89 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఈ గ్రామాల నుండి 17వేల కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి వరదల నుండి కాపాడారు. కానీ అట్టి పునరావాస కేంద్రాలనుండి ప్రజలను మరలా తిరిగి వారి ఇండ్లకు పంపించేశారు. గోదావరి ఉధృతిని చూసి రేపటికి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అంచనా వేయలేక ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే గుండాల, ఆళ్ళపల్లి, దుమ్ముగూడెం, చర్ల మండలాలలో వాగులు ఉప్పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీనికి తోడు గోదావరి ప్రమాద స్థాయిని మించి ప్రవహించడంతో జాతీయ రహదారులు కూడా ముంపుకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజా రవాణా మరలా ఎక్కడిక్కడే నిలిచి పోయే ప్రమాదాలు కనిపిస్తున్నాయి.

**–ఒక పక్క పంద్రాగష్టు వజ్రోత్సవవేడుకలు .. మరో పక్క గోదావరి వరదల ఆందోళన**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఒక పక్కన ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంద్రాగష్టు వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి కమిటీలను ఏర్పాటు చేసి వాడవాడలా వేడుకలు ఘనంగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉండగా, సడన్‌గా గోదావరి వరదలు ముంచుకురావడంతో జిల్లా యంత్రాంగాని పెను సవాళ్ళుగా మారింది. జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి నుండే అనేకమంది అదికారులు వరదల విధుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇటు పంద్రాగష్టు వేడుకలను అటు వరదలను ఎదుర్కోవడం జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు సవాళ్ళుగా మారింది.

# కర్షకుల కష్టం వర్షార్పణం

**(మొదటి పేజీ తరువాయి..)**

గత మూడేళ్లుగా రైతు పడుతున్న కష్టం పగవాడికి కూడా రాకూడదేమో.. భూమిని నమ్ముకుని సాగులోకి దిగిన రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు అడ్డుపడుతున్నాయి. ఇవి చాలదన్నట్లుగా ప్రకృతి విరుచుకుపడి పండినపంటను చేతికందకుండా చేస్తుండగా మరోవైపు తెగుళ్ల రూపంలో పంటను మధ్యలోనే తుంచేస్తున్నాయి. పండిన కాస్తా పంటకు గిట్టుబాటు ధర వస్తుందని ఆశపడిన రైతన్నకు దళారులు మధ్యలోనే దండుకుంటున్నారు. మూడేళ్ల క్రితం పంట భారీగా దిగుబడి వచ్చినప్పటికీ పండినపంటకు తగ్గట్లు గిట్టుబాటు ధర లేక రైతులు దళారుల చేతిలో పంటను పెట్టాల్సి వచ్చింది. గత ఏడాది పంట బాగా పండుతుందని భావించినప్పటికీ తెగుళ్ల రూపంలో మధ్యలోనే పంట ఆవిరైపోయింది. ఈ ఏడాది తొలకరిలోనే విత్తనాలు నాటినా తొలిదశలోనే వానలు వరదలు భారీగా వచ్చాయి. తొలకరిలోనే రైతులు వ్యవసాయానికి సన్నద్ధం అవుతూ విత్తనాలు నాటుతుండగా మరికొందరు రైతులు విత్తనాలు నాటి మొక్కవచ్చే దశలోనే జులై మాసంలో కురిసిన భారీ వర్షాలకు విత్తనాలు పురిటిలోనే కనుమరుగయ్యాయి. వరుసగా మూడేళ్లుగా రైతాంగాన్ని కుంగదీస్తున్న తీరు రైతుకంట కన్నీళ్ళు తప్ప చెప్పుకోవటానికి ఏమీ మిగలలేదు.

**తెగుళ్ల ఓవైపు...ప్రకృతి ప్రకోపంమరోవైపు...**

రైతుకు నిలువ నీడ లేకుండా ఆదిలోనే దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి సహకరించకపోవడంతో రైతుకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు తోడుకావటంతో పంటిన పంట వర్షార్పణం కావాల్సి వస్తుంది. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టినా ఆ పెట్టుబడి ఖర్చులు కూడా తీరటం లేదు. తొలకరి దశ నుంచి కలుపు తీయటం మొదలుకొని కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు, యంత్రాలను వినియోగించటంతో వాటికి చెల్లించే ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, పైమందు ఇలా సర్వం ఖర్చులు కూడా రైతు అందినకాడికి అప్పులు చేసి పరువుకోసం సాగులోకి దిగినప్పటికీ చివరకు నష్టాన్ని కన్నీళ్ల రూపంలో చూసుకోవాల్సిన దైన్యస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వాలు రైతుకు సరైన సూచనలు, సలహాలు సకాలంలో ఇవ్వకపోవడం రైతులను చైతన్యపర్చలేకపోవడం నిరాశకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వాలు మారిన రైతు కష్టానికి ఫలితం దక్కడం లేదు.

**... రైతాంగాన్ని నిలువుదోపిడీ చేస్తున్న కేటుగాళ్లు..**

విత్తనాల కోసం పరుగులు పెట్టే రైతు ఆసరాను ఆసరాగా చేసుకొని కొందరు కేటుగాళ్లు అందినకాడికి దోచుకుంటున్నారు. విత్తనాల ధర మార్కెట్లో ఒక లాగా ఉంటే అంతకు రెట్టింపుగా వసూళ్లకు పాల్పడుతున్నారు. పత్తి, మిర్చి విత్తనాల ప్యాకెట్లపై ఉన్న ధరను రైతుకు చూపించి అదే ధరను రైతునుంచి వసూళ్లు చేస్తున్నారు. దీంతో సగానికిసగం అదనంగా ఎమ్మార్పీ రేటుకంటే తక్కువగా ఉండే విత్తనాల ప్యాకెట్లను రైతుల అవసరాలను క్యాష్‌గా మలుచుకుంటున్నారు. పై ఎరువుల ధరలపై కూడా దాదాపు సగానికి తేడాలో వ్యాపారులు ఎరువులను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ అంతకు రెట్టింపుగా పురుగుమందు డబ్బాలపై ఉన్న ధరను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీని కూడా చెల్లించకుండా దొంగచాటుగా బిల్లులను ముద్రించి అవి రైతుకు అందజేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తనిఖీకి వచ్చే క్రమంలో నామమాత్రంగా ఆయా బిల్లులపై నమోదు చేసిన కొద్దిపాటి అమ్మకాల వివరాలను చూపిస్తూ బ్లాక్‌మనీగా చెలామణీ చేస్తున్నారు. రైతు పండించిన పంట తేమగా ఉందని దీనికి ధర ఎక్కువగా పలకదని మోసాలకు పాల్పడుతున్నారు. పంట తూకం వేసే సందర్భంలోను, ఇష్టానుసారంఘం తూకం వేస్తూ రైతును మోసం చేస్తున్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించకపోగా జెండాపాట పేరుతో కొద్దిపాటి పంటకు అధిక ధర పలికినట్లు ప్రచారం చేసి ఎక్కువ మొత్తంలో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత లేదని, తేమశాతం ఎక్కువగా ఉందని, పంట రకంలో తేడా ఉందని రైతును నిలువునా మోసానికి గురిచేస్తున్నారు. ఇలా ఏడాదికేడాది రైతు దగాకు గురివాల్సి వస్తుంది. ఒకవైపు ప్రకృతి సహకరించకపోగా మరోవైపు తెగుళ్ల వెంటాడుతూనే ఉన్నాయి. పండిన కొద్దిపాటి పంటకు గిట్టుబాటు లేక నష్టానికి అమ్ముకోవాల్సి వస్తుందని, దెబ్బమీద దెబ్బ పడుతుండటంతో కుటుంబాన్ని నడిపించలేని దయనీయ స్థితి లో ఉండి మధ్యలోనే తనువు చాలిస్తున్నారు. ప్రభుత్వాలు రైతులపై సవితితల్లి ప్రేమను చూపించటం రైతును మరింత కుంగదీస్తున్నాయి. ఈ ఏడాదైనా రైతు గట్టు ఎక్కుతాడేమోనని ఆశించినప్పటికీ తొలినాళ్లలోనే వర్షాల రూపంలో కన్నీళ్లు మిగిల్చాయి.

# వజ్రోత్సవ వేడుకలు

మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రణాళికాబద్ధంగా వేడుకలు విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముంఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రజా ప్రతినిధుల సమక్షంలో వజ్రోత్సవ వేడుకలు అధికారికంగా ప్రారంభించారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రెండు వారాల పాటు జిల్లాలో వేడుకలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో పండుగ వాతావరణం కనిపించేలా వేడుకలు నిర్వహనకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, దీనికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. జాతీయ పతాకాలు ఇంటింటికి పంపిణీకి గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామదీపికలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రతి ఇంటికి జాతీయ జెండాల కార్యక్రమం చేపట్టామని ఈనెల 11లోగా పూర్తి చేస్తామని తెలిపారు. పంపిణీ చేసిన జాతీయ జెండాలను జాతీయ జెండా ఫ్లాగ్‌కోడ్ పాటించి ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటల వరకు జాతీయ జెండాను ఆవిష్కరించి ఆగస్టు 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అవనతం చేయాలని సూచించారు. ఈనెల 22వ తేదీ వరకు 6 నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు సినిమా హాల్స్‌లో గాంధీపై రూపొందించిన చిత్రాన్ని ఉచితంగా చూపించేందుకు ఏర్పాట్లు చేసి విద్యార్థులకు పాఠశాలలు, సినిమా హాళ్ల మ్యాచింగ్, బ్యాచింగ్ చేశామన్నారు. ఇప్పటికే మొదటి రోజు జిల్లాలో 16 సినిమాహాళ్లలో 85వేల మంది విద్యార్థులు సినిమాను వీక్షించారని తెలిపారు. 10వ తేదీ మంగళవారం గుర్తించి 67 ప్రాంతాలలో జిల్లా, మండల అధికారులు వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటడం, ఫ్రీడమ్ పార్కులు ఏర్పాటు చేసేందుకు అన్ని సిద్ధం చేశామని తెలిపారు. 11వ తేదీన క్రీడాకారులతో పాటు యువత స్వచ్ఛందంగా ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం పార్కు వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 13వ తేదీన ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహ కలిగించేలా విద్యార్థులతో ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., ఎన్జీవోలతో ర్యాలీలు కళాప్రదర్శనలు నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. 14వ తేదీన తెలంగాణ సాంస్కృతిక సారధులచే జాతీయ భావం పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీన పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 10వేల మంది ప్రజలతో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా 16వ తేదీన జిల్లాలో అన్ని ప్రధాన కూడళ్లు, విద్యాలయాల్లో ఒకేసమయంలో జాతీయ గీతాలపన కార్యక్రమం చేపట్టేలా పోలీస్ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. 17వ తేదీన జిల్లా మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు స్థానిక యూత్‌క్లబ్, స్వచ్ఛంద సంస్థలు, యువతను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18వ తేదీన గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలలో క్రీడోత్సవాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 19వ తేదీన జిల్లాలోని హాస్పిటల్‌స, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వృద్ధాశ్రమాలలో పండ్లు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమానికి యంత్రాగాన్ని సిద్ధం చేశామన్నారు. 20వ తేదీన గ్రామ, మండల స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. 21వ తేదీన గ్రామ మండల, జిల్లాపరిషత్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 22వ తేదీన ముగింపు కార్యక్రమాలు అన్ని మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో భక్తరామదాసు కళాక్షేత్రంలో ఉంటాయని తెలిపారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పటిష్ట కార్యాచరణతో వేడుకలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 13వ తేదీ ఉదయం మొదలు జాతీయ జెండాను ప్రత్యేక స్థానాలయందు ఎగురవేసి 16వ తేదీ సూర్యాస్తమయం సమయానికి జాతీయ జెండాను నెమ్మదిగా క్రిందికి దించి అగౌరవపరచకుండా తగిన స్థానిలో జాగ్రత్తగా భద్రపరచాలని వివరించారు.

# బిజేపీ వాళ్లు గాడ్సే వారసులు

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రారంభించారు. అనంతరం కూసుమంచిలో జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జాతిపితగా మహాత్మాగాంధీని ప్రపంచమే గౌరవిస్తుంటే గాంధీని చంపిన గాడ్సే వారసులు అధికారంలోకి వచ్చి గాంధీ సిద్ధాంతాన్ని అవమానించడాన్ని తప్పుపట్టారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎలాంటి పాత్రలేని బిజెపి తామే స్వాతంత్ర్య తీసుకొచ్చినట్టుగా ప్రచార ఆర్భాటానికి పాల్పడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజేపీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీ కుటుంబ సభ్యులైన సోనియా, రాహూల్‌పై కక్ష సాధింపునకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా ఎదుర్కొలేక ఈడీ నోటీసులు ఇప్పించి విచారణ పేరిట రోజుల తరబడి వేధింపులకు పాల్పడుతున్న బిజేపీ పాలకులకు దేశ ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. దేశ భవిష్యత్తు చల్లగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన వేలమంది కాంగ్రెస్ నాయకులను బ్రిటీష్ పాలకులు అండమాన్ జైల్లో నిర్భందించి అనేక చిత్రహింసలు పెట్టి ప్రాణాలు తీశారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం పోరాటంలో తెలుగువారి చరిత్ర ఉందన్నారు. దేశానికి జెండాను అందించిన పింగళి వెంకయ్య, గోకరాజు పట్టాభి సీతారామయ్య లాంటి పోరాటయోధులు కీలక భూమిక పోషించారని, స్వాతంత్ర్య పోరాటంలో తెలుగువారి చరిత్ర ఉందన్నారు. ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని ప్రజలకు వివరించటమే ఆజాదీకా గౌరవ్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశ మంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్‌ను దేశాన్ని వేరువేరుగా చూడలేమని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పోరాట ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకూ కాంగ్రెస్ సిద్ధాంతం ఉంటుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడతారని తెలిపారు. టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవీరెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ , రాహూల్‌గాంధీలను ఈడీ కేసులతో విచారించటం చేతగానితనమని విమర్శించారు. కూసుమంచి శివాలయం నుంచి కేశవాపురం, జీళ్లచెరువు, గోపాలరావుపేట, తల్లంపాడు, పొన్నెకల్లు, మద్దులపల్లి గ్రామాల్లో మొత్తం 15 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నాయకులు మాధవీరెడ్డి, శేఖర్‌గౌడ్, వీరభద్రం, సౌజన్య, బంధయ్య, సంతోష్, మట్ట గురవయ్య పాల్గొన్నారు. కూసుమంచి శివాలయం నుంచి కేశవాపురం వెళ్తున్న ఆజాదీ గౌరవ్ యాత్రలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను వీఆర్‌ఏలు కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. యాత్రలో భాగంగా శివాలయం వద్ద స్వాతంత్ర్య సమర యోధులను తెలంగాణ కా ంగ్రెస్ శాసనసభా పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఘనంగా సన్మానం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు చాగంటి నారాయణ, ఉన్నం వెంకయ్య, సోమ్లానాయక్ తదితరులకు శాలువా కప్పి సత్కరించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, శేఖర్‌గౌడ్, దొబ్బల సౌజన్య పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

**కరకగూడెం,ప్రభాతవార్త:** మణుగూరు సబ్ డివిజన్‌లో మణుగూరు,పినపాక,కరకగూడెం మండలల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని మండల ఆదివాసీ హక్కులను పరిరక్షించాలంటూ గిరిజన గ్రమాల్లో మావోయిస్టుల పెత్తనాన్నీ నిరిస్తూ ఆదివాసీ సంఘాల పేరిట 3 మండాలల్లో కుమురంభీం విగ్రాహాల వద్ద కరపత్రాలు దర్శనమిచ్చాయి మండ పరిధిలోని వీరాపురం క్రాస్‌రోడ్డులో గల కొమరంభీం విగ్రహం వద్ద సోమవారం రాత్రి మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. 'మావోయిస్టులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం ఆదివాసీ హక్కులను రక్షించుకుందాం' అసలైన ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుందాం. అంటు ఆదివాసీ సంఘాల పేరుతో రోడ్లపై పడేసి ఉన్న కరపత్రాలను స్థానిక ప్రజలు బాటసారులు ఆసక్తిగా చదువుతున్నారు. అమాయక ఆదివాసీ ప్రజల ప్రాణాలతో మావోయిస్టులు చెలగాటం ఆడుతున్నారని ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోండి నిజంగా మీ పార్టీ ఆదివాసీల కోసమే పని చేస్తే ఇన్ని సంవత్సరాల కాలంలో మీ వల్ల ఆదివాసీల జీవితాల్లో ఏం మార్పు వచ్చింది అని ఆదివాసీ సంగాలు మావోయిస్టులను ప్రష్నించాయి. మైదాన ప్రాంతాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంటే మావోయిస్టుల కబ్జాలో ఉన్న ఆదివాసీ గ్రామాలు ఎటువంటి సౌకర్యాలు లేక అందకారంలో మగ్గుతున్నాయని ఆరోపించారు. ఈ విషయం మావోయిస్టులకు తెలిసినప్పటికీ ప్ష్నించే ఆదివాసీలను చంపడానికి ప్రజాకోర్టులు పెట్టే బదులు ప్రతీ ఆదివాసీ అంతరంగాన్ని, అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఆదివాసీసంఘాలు సూచించాయి. అమాయకత్వాన్ని పార్టీ ప్రయేజనాల కోసం వాడుకోవద్దని పేర్కొన్నారు..

## జిల్లా కాంగ్రేస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా గీత

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:**



జిల్లా కాంగ్రేస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా వైరా మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల గీతను నియమిస్తూ జిల్లా కాంగ్రేస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా బత్తుల గీతకు అందించారు. తనను నియమించినందుకు జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యకు గీత కృతజ్ఞతలు తెలిపారు. పదవి రావడానికి కృషి చేసిన మధిర శాసనసభ్యులు, సీఎల్పీ నాయకుడు మల్లు భట్టీవిక్రమార్క, మల్లు నందినికి బత్తుల గీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకొని నిరంతరం పార్టీ పటిష్టకు కృషి చేస్తానని గీత తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలిగా పదవి రావడం పట్ల కాంగ్రేస్ నాయకులకు అభినందనలు తెలియజేశారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గోపాలరావు

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:**



మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యామాల గోపాలరావును సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. గత మూడుసార్లు మండల కార్యదర్శిగా పనిచేస్తూ జిల్లా కౌనినసల్‌లో సభ్యునిగా ప్రాతినిధ్యం పొందారు. జిల్లా నూతన కమిటీలో వైరా నుండి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గోపాలరావును ఎన్నుకున్నారు. గోపాలరావు నియామకం పట్ల వైరా సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, బట్టు లక్ష్మయ్య, పఠాన్ కరిముల్లా, తిరుమలయ్య, ఆళ్ళ రాంబాబు, బండారుపల్లి ముత్తయ్య, కొండా రామకృష్ణ, మూటకొండ, షేక్ షరీఫ్, మధు, అవినాష్‌రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ జెండాల పంపిణీ

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి జాతీయ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపాల్ కమీషనర్ ఎన్.వెంకటపతిరాజు, సిఐ సురేష్, ఎస్సై వీరప్రసాద్, టిపి ఎస్.భాస్కర్, ఏఈ అనిత, టిఎం సి.వెంకటేశ్వర్లు, వార్డు అధికారులు, మెప్మా ఆర్‌పిలు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన హక్కులకు మరో పోరాటానికి సిద్ధం కావాలి

**వైరా, ఆగస్ట్09, ప్రభాతవార్త:** ఆగస్టు9న ప్రపంచ గిరిజన హునకల దినోత్సవాన్ని జరపాలని 1994లో ఐక్యరాజ్య సమితి పిలుపును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంలో గిరిజనుల పాత్ర మరువలేదని, వారి స్పూర్తితో గిరిజన హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వాళ్ళకు వ్యతిరేకంగా జరిగిన గిరిజన తిరుగుబాటులో వేలాది మంది గిరిజన పోరాటయోధులు ప్రాణత్యాగం చేసిన ఫలితంగానే భారత రాజ్యాంగంలో గిరిజనులకు హక్కులు, చట్టాలను చేర్చారని తెలిపారు.

## 10వ వార్డులో జాతీయ జెండాలు పంపిణీ



**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 10వ వార్డు నందు ఆ వార్డు కౌన్సిలర్ కర్నాటి నందిని ఆధ్వర్యంలో మున్సిపాల్ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి జాతీయ జెండా ఇవ్వడం జరిగింది. ఈ నెల13 నుంచి 15వ తారీఖరు వరకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని, దేశం పట్ల, దేశ ప్రజల పట్ల జాతీ భావంతో మెలగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఉప్పల్, ఆర్పి నాగమణి, విలేజ్ వర్కర్ మేరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు పంట నష్టపరిహారం చెల్లించాలి

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:**



అధిక వర్షాలు కురిసి పత్తి పంట దెబ్బతిందని వెదజల్లే వరి, మిర్చి నారుమళ్ళు మొలక దశశలో కుళ్లిపోయిదని ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ, మండల కమిటీ సంయుక్త సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరం పెట్టిన పెట్టుబడులకు నష్టం వాటిల్లిందని, ఈ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే అధిక వర్షాలు కురిసి పంటలు తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితి నెలకొందని,వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పెంచిన మిర్చి నారుమళ్ళు కుళ్లిపోయాయని, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పత్తి పంట పూర్తిస్థాయిలో దెబ్బతిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట సర్వే నిర్వహించి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

డిఏపి కొరత, వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే తీవ్రంగా ఉందని, దీని వలన రైతులు అధిక ధరలు భారం మోయలేక మోస్తూ ఆర్ధికంగా కుంగిపోతున్నారని అన్నారు. ఎరువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి కరెంటు సరఫరా అస్తవ్యస్థంగా తయారైందని, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా పున:రుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, కమిటీ సభ్యులు శీలం వెంకటరెడ్డి, పారుపల్లి శ్రీనాధ్, పల్లెబోయిన కృష్ణ, వెంపటి రాజా, కామినేని రవి, గొల్లపూడి ప్రకాశరావు, సంక్రాంతి పురుషోత్తం, ఎస్‌డి.పాషా, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, వడ్లమూడి మధు, దేవభక్తిని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుమందు తాగి యువకుడు మృతి

**టేకులపల్లి,ఆగస్టు9 ప్రభాతవార్త:**



మండలంలోని కొండంగులబోడు గ్రామంలో పురుగు మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం కొండంగుల బోడు గ్రామానికి చెందిన బానోత్ జగన్ (26) భార్య లావణ్యతో గోడవ పడుతుండేవాడు. భార్య భర్తలు గోడవ పడి భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో భార్య సోదరులు కొట్టడంతో మనస్థాపం చెంది పురుగు మందు తాగినట్లు తెలిపారు. మృతుని తండ్రి సీతారం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు కలరు.

## మనస్థాపంతో యువకుడు మృతి

**టేకులపల్లి,ఆగస్టు9 ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో పురుగు మందు తాగి యువకుడు మృతి చెదిన సంఘటన మంగళవారం జరిగింది. బోడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కె.లింగయ్య కథనం ప్రకారం సంపత్‌నగర్ గ్రామానికి చెందిన బదావత్ వంశీ (22) ఆదే గ్రామానికి చెందిన సంతోషీతో వివాహం జరిగింది. భార్య భర్తల మధ్య గోడవ జరిగి భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపం చెంది ఈ నెల 3వ తారీఖున ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుమందు త్రాగినాడు. గుర్తించి తల్లిదండ్రులు కొత్తగూడెం వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి బదావత్ నాగేష్ పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు మూడు నేలల పాప కలదు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:** సెంట్రల్ పార్కు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. మండలంలోని తెలగరామవరం పంచాయతీ సూర్యాతండాకు చెందిన సంతోష్, రామకృష్ణలు బైక్‌పై వస్తూ ఆటోను ఢీ కొట్టారు. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. రామవరం నేతాజీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ రవికి కూడా గాయలయ్యాయి. క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఆజాద్ కి గౌరవ్‌యాత్రలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు పొదెం



**గుండాల, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పిలుపులో బాగంగా 75 సంవత్సరాల స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో బాగంగా గుండాల నుంచి డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య పాదయత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం లక్షలాధి మంది ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన వారి ఉద్యమ స్పూర్తితో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న భారత్‌కు ఆజాది కి గౌరవ్ పేరుతో ముందుకు సాగుతున్నామన్నారు. ఎంతో మంది దేశ భక్తుల ప్రాణ త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్, మండల అధ్యక్షులు ముత్యంచారీ, పోంబోయిన ముత్తయ్య, జిల్లా నాయకులు నాగ సీతారాములు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలూరి కోటేశ్వర్‌రావు, చీమల వెంకటేశ్వర్లు, నవీన్, రఘునాథం,కృష్ణారెడ్డి, విజయ్,గాంధీ,ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.




## మొహరం వేడుకల్లో దేశభక్తి భావం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన మొహరం వేడుకల్లో దేశభక్తి భావం వెల్లివిరిసింది. మొహరం వేడుకల్లో భాగంగా పీరీలను ఊరేగించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది పీరీలను అందమైన వస్త్రాలతో అలంకరిస్తారు. ఈ సారి మువ్వన్నెల జెండాను పోలి ఉండేలా మూడు రంగులతో పీరిని అలంకరించారు. ఈ పీరీలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి గొమ్మూరు వద్ద ఉన్న ఈద్గా వద్దకు ప్రదర్శనగా వెళ్ళారు. ఈ యాత్రలో మూడు రంగుల పీరి ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. స్థానికులు దీన్ని ఆసక్తిగా తిలకించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని పీరీలను మువ్వన్నెల జెండా మాదిరిగా అలంకరించామని ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమాంపాషా, యాకూబ్, అబ్బాస్, పాషా, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కృషాపు గ్రామ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల గోదావరి వరదల్లో తీవ్రంగా నష్టపోయిన వర్కృషాపు గ్రామానికి చెందిన వురద బాధిత కుటుంబాలకు సింగరేణి కాలరీస్ ఉద్యోగం చేస్తున్న రేగడ జగదీష్, స్నేహ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బాధితులకు మంగళవారం నిత్యావసర సరుకులను అందించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించి ప్రస్తుతం సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగం చేస్తున్న రేగడ జగదీష్ ఇటీవల వరదలకు నష్టపోయిన సంగతిని తెలుసుకుని వర్కృషాపు గ్రామానికి తన వంతు సహాయంగా ఎంతో కొంత బాధిత కుటుంబాలకు చేయూత నివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ నిత్యావసర సరుకులను అందించారు. ఈ విపత్కర సమయంలో తన వంతుగా సహాయం చేసిన జగదీష్ కుటుంబానికి వర్కృషాపు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామీణవైద్యులు పరిధికి మించి వైద్యం చేయరాదు

**-తహసిల్దార్ భరణిబాబు**

చర్ల, ప్రభాతవార్త :



చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరులో మంగళవారం చర్ల తహసిల్దార్ భరణబాబు అధ్యక్షతన గ్రామీణ వైద్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. గ్రామీణ వైద్యులు వారి వద్ద చికిత్స పొందే రోగుల వివరాలను ప్రతి రోజు ప్రభుత్వ వైద్యాధికారికి తెలియజేయాలని, వారి పరిధికి మించి వైద్యం చేయరాదని, వ్యాధి ప్రమాద స్థితికి రాకముందే ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ .. గ్రామీణ వైద్యుల వద్ద నమోదయ్యే రోగుల వివరాలు ప్రతి రోజు తెలియ చేసిన ఎడల ఆ గ్రామంలో వ్యాధి నివారణ చర్యలు, వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి వ్యాధి నియంత్రణ చేయవచ్చు కనుక రోగుల వివరాలను అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యులు డిపీఎంవో సత్యనారాయణ, హెచ్ఈవో వేణుగోపాలరావు, హెల్త్ సూపర్‌వైజర్‌లు రాంప్రసాద్, పుష్పావతి, వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగష్టు వజ్రోత్సవ వేడుకలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి విజయవంతం చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం, ప్రభాతవార్త :

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించే వజ్రోత్సవ వేడుకలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి విజయవంతం అయ్యేలా చూడాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రు అన్నారు. మంగళవారం నాడు ఉదయం తన చాంబర్‌లో సంబంధిత యూనిట్ అధికారులతో కలిసి ఈ నెల 15 నిర్వహించే 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో చేయవలసిన పనుల గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున వేడుకలకు వచ్చే ప్రజా



ప్రతినిధులకు అధికారులకు మరియు విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ అధికారి ఎటువంటి బాధ్యతలు అప్పగించారో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎటువంటి పొరపాట్లు దొరలకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. అతిధులను స్వాగతం పలికే దగ్గర నుండి కార్యక్రమాలు అయిపోయే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా అతిధులకు, అధికారులకు, విద్యార్థిని, విద్యార్థులకు కూర్చోవడానికి సరియైన సీట్లు ఏర్పాటు చేయాలని స్టేజి డెకరేషన్ మంచినీటి సౌకర్యం మరియు కల్చరల్ బృందాలు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు అందించే బహుమతులు అమౌంట్ ఒళ్ళు బ్యాడ్జీలు ఎయిర్ బెలూన్ పత్రికా విలేకరులకు ప్రత్యేకమైన సీటింగ్ అరేంజ్మెంట్ అదేవిధంగా పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా వారికి అప్పగించిన పనులను సంబంధిత అధకారులు మీ యొక్క సిబ్బందితో చేయించి వేడుకలు విజయవంతం అయ్యేవిధంగా చూడాలని ఆయన అన్నారు. ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల ఔదార్యం వెలకట్టలేనిది

**-దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గోదావరి వరద బాధితుల కోసం భద్రాద్రికొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవీపల్లి ప్రెస్‌క్లబ్ పాత్రికేయుల ఔదార్యం వెలకట్టలేనిదని దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. లక్ష్మీదేవీపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల గోదావరి వరదలకు పూర్తిగా నిరాశ్రయులైన సున్నంబట్టి, బైరాగులపాడు, గంగోలు డబుల్‌బెడ్‌రూం గ్రామాలకు చెందిన వరద బాధిత కుటుంబాలకు మంగళవారం స్థానిక ఎంపీడీవో చంద్రమౌళి చేతులమీదుగా దుప్పట్లు, చీరలు, పిల్లల డ్రెస్‌లు, షర్ట్, పాయింట్‌లను అందించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన కొందరు వస్త్ర వ్యాపారస్తులు వరద బాధిత కుటుంబాలు ముందుకు వచ్చారు. వారి సహాయ సహకారాలతో లక్ష్మీదేవీపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాణోతు వీరు, కార్యదర్శి శంకర్, కోశాధికారి జోగం తారక్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ .. వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల కుటుంబాల కోసం పత్రికల్లో ప్రచురితల్లో అనేక శీర్షికలు రాసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడమే కాకుండా మానవతా దృష్టితో పాత్రికేయులు, వరద బాధిత కుటుంబాలకు అండగా నిలిచి తమకు తోచిన సహాయాన్ని అందించి బాధితులకు అండగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. సుమారు 200ల కుటుంబాలకు చెందిన ఏడువందల మంది వరద బాధితులకు ఈ దుస్తులను పంపిణీ చేశారు. లక్ష్మీదేవీపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు పురుషోత్తం, రాజశేఖర్, రాము, పాషా, ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, గ్రామస్తులు అర్జున్, జైసింహా, గంగోలు గ్రామపంచాయతీ సర్పంచ్ పాల్గొన్నారు.

## వేతనాలు ఇవ్వాలని హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల ఆధ్వర్యంలో నిరసన

భద్రాచలంక్రైం ప్రభాతవార్త :

ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన హాస్టల్ వర్కర్స్ నిరవధిక సమ్మె ప్రారంభించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హాస్టల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే.బ్రహ్మాచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల తొమ్మిది నెలలుగా వేతనాలు లేక తమ కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వానికి అధికారులకు దండం పెట్టిన దరఖాస్తు ఇచ్చిన పట్టించుకోలేదని పెద్ద ఎత్తున పోరాటం చేసి ఐటిడిఏ పాలకమండలి సమావేశం సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ రేగ కాంతారావు 11 నెలలు పిహెచ్ఎం వర్కర్స్‌కి 9 నెలల పెండింగ్ వేతనాలు హాస్టల్‌లో పనిచేసే వర్కర్స్‌కి పది దోజుల్లో వేతనాలు ఇస్తామని రెండు నెలలు దాటిన సమస్య పరిష్కారం కాలేదని హాస్టల్స్‌లో వంట చేసే కార్మికులు తమ కుటుంబాన్ని పస్తూ ఉంచుకొని గత 14 నెలలుగా గిరిజన హాస్టల్లో పిల్లలు కడుపు నింపుతూ వారి మాత్రం జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఐటిడిఏ ప్రభుత్వాధికారులు పట్టించుకోని కారణంగా అనివార్య పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరవదిక సమ్మె కొనసాగుతుందని కార్మికుల ఐక్యత ముందుకెళ్లాలని ప్రభుత్వం అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ రైల్వే వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు హీరాలాల్, సిఐటియు పట్టణ కన్వీనర్ వైవి.రామారావు, శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, ఎన్.నాగరాజు, కుమారి, లక్ష్మి, రామారావు, లక్ష్మిదేవి, శాంతమ్మ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## ఏఎస్‌పీ, ఏవీఎస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త ::

ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జెండా ఎగువేశారు. ఏవీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూపా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ గ్రామసర్పచర్ కాపుల కృష్ణఅర్జున్‌రావు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏటిప మండల అధ్యక్షులు శ్యామల రామారావు, ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మీపతి, ఆదివాసీ సీనియర్ నాయకుడు దేశ్ వెంకటరావు, ఏటిప రాష్ట్ర కార్యదర్శి బెండబోయిన సత్యనారాయణలు మాట్లాడుతూ .. ఆదివాసీ దినోత్సవానికి సెలవుదినంగా ప్రకటించాలని, ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలని, ఆదివాసీ దినోత్సవాన్ని హక్కుల దినంగా చట్టాలు, హక్కులు నిర్వీర్యం కాకుండా



చూడాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. ఏఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి పాండు హేమసుందర్ మాట్లాడుతూ .. చట్టాలు, హక్కులు, జీవోలు సాంస్కృతి సంప్రదాయాలు ఇంప్లిమెంట్ చేయాలని పరిస్థితిలో అధికారులు ఉన్నారని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్‌పీ) ఆధ్వర్యంలో ఆగష్టు 1 నుండి నవ ఉత్సవాలు గ్రామగ్రామాన జెండా ఎగురవేస్తూ ఆదివాసీ సమాజాన్ని చైతన్యం చేస్తూ ప్రతి ఆదివాసీ గూడెంను యుద్ద యాత్ర పేరు మీద ఉద్యమాలు చేయాలని, యువతీ, యువకులకు కొమరం భీం, సమ్మక్క సారలమ్మల ఆశయాలతో ఉద్యమాల చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయూ సంఘ నాయకులు తాటి రామకోటయ్య, యుటిఎఫ్ సంఘం నాయకులు కాక రాంబాబు, హెల్త్ డిపార్టుమెంట్ నుండి కోంద్రు నరసింహారావు, అంగన్‌వాడీ నుండి స్వరూప, ఎస్టీ గర్ల్స్ హాస్టల్ నుండి గొంది విజయలక్ష్మి, ఫారెస్టు డిపార్టుమెంట్ నుండి కొర్సా శ్రీరాములు, పోలీసు సిఆర్‌పీఎఫ్ నుండి ఠాకూర్, నాయకులు సంఘం నుండి పొన్నం రామకృష్ణ, తుడుం దెబ్బ నుండి తాటి లక్ష్మణ్, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తుర్రం రవి, కేశవపురం పంచాయతీ సర్పంచ్ కోరం నాగేంద్రబాబు, తదితరులు ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆజాదీకా అమృతోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలి

**మధిర,ఆగస్టు 9, ప్రభాతవార్త :**

భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా,రాష్ట్రంలో ప్రభుత్వ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అమృత ఉత్సవాలను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిప్రజలను అధికారులు కోరారు. మంగళవారం మధిర తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ రాంబాబు అద్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధిర సీఐ ఒడ్డేబోయిన మురళి, ఎంఈవో వై ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, మధిర పట్టణ, రూరల్ ఎస్సైలు సోమ సతీష్‌కుమార్, సురేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్



రాంబాబు సీఐ మురళి మాట్లాడుతూ... దేశ సార్వభౌమాదికారాన్ని జాతీయుత వాదాన్ని ప్రతిబింబించేలా ప్రతి ఇంట తిరంగా జెండా ఎగురవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9నుండి 21వ తేదీ వరకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత విద్యార్ధిని విద్యార్ధులు అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. 13 నుండి 15వ తేదీ సాయంత్రం వరకు ప్రతి ఇంటిపైన మన జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. అలాగే 16వ తేదీన ఉదయం దేశవ్యాప్తంగా 10గంటల తర్వాత నిర్వహించే జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఇంటికి బయటికి వచ్చి జాతీయ గీతాలాపనలో పాలుపంచుకోవాలని కోరారు. అలాగే వజ్రోత్సవాల నేపథ్యంలో టూ కే రన్‌ను నిర్వహించనున్నామని,దీనిలో యువత విద్యార్థులు, ఉద్యోగులు పాలుపంచుకోవాలని కోరారు. ఈ నెల 21వరకు జరిగే ప్రతి కార్యక్రమం భారతీయ పౌరులుగా మనమందరం గర్వపడే విధంగా జాతీయ స్ఫూర్తిని దేశభక్తిని ఐక్యతను ప్రస్ఫుటం చేసే విధంగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# 26 నుంచి జరిగే ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవతం చేయండి

**మధిర, ఆగస్టు 9, ప్రభాతవార్త :**

ఈ నెల 26,27,28వ తేదీల్లో ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు కొత్తగూడెం కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అద్యక్షులు మడుపల్లి లక్ష్మణన పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర మహాసభల పోస్టర్లను మధిర పట్టణంలో ఎఐఎస్ఎఫ్ మధిర పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కు దక్కిందని అన్నారు. 86సంవత్సరాలుగా దేశ సమగ్రత కోసం, విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటినుండి నేటివరకు





విద్యార్థులు ఎదుర్కొటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా, విద్యారంగ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం. చదువుకై పోరాడుతామంటూ అలుపెరగని సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులకు తెలియపరుస్తూ, విద్యార్ధి లోకాన్ని చైతన్య పరచడం కొరకు తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభ నిర్వహజస్తున్నామన్నారు. ఈ మహాసభలతో రాష్ట్రంలోని 33జిల్లాల నుండి 700ల మంది ప్రతినిధులు హాజరైతున్నారన్నారు. ఈ మహాసభలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి మరిన్ని ఉద్యమాల కోసం భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలనిఆయన ఈ సందర్భంగా విద్యార్ధి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు యంగల ఉజ్వల్, మధిర పట్టణ నాయకులు సతీస్, వాసు అర్షద్ అరుణ్, వెంకటేష్, సాంబరాజు, ఆసిఫ్ పాల్గొన్నారు.

# మున్నేరు చెక్‌డ్యామ్‌లో పడి ఇద్దరు మృతి

## రెండు కుటుంబాల్లో కన్నీరుమున్నీరు
## అంత్యక్రియలకు పువ్వాడ ఆర్థిక సహాయం

**రఘునాథపాలెం ఆగస్టు 9 ప్రభాతవార్త**

ఇద్దరు యువకులు మృత్యువాతపై రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. కళ్లముందే వారిరువురు సమీపంలోని మున్నేరు చెక్‌డ్యామ్ వద్దకు వెళ్లి నీటిలో కొట్టుకుపోయిన ఇరువురి మృతితో వేరు వేరు



కుటుంబాల్లో రెండు గ్రామాల్లో శోకసముద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం రఘునాథపాలెం మండలం పాపటపల్లి రైల్వే ఎస్సీ కాలనీలో నివసిస్తున్న మహేష్ (23), వీరశేఖర్ (30) చేపలు పట్టేందుకు వెళ్లి సమీపంలో ఉన్న నల్లవాగులో నీటమునిగి కొట్టుకు పోయారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు గాలింపు చర్యలు చేపట్టడంతో దొరికిన ఇరువురి మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. వీరశేఖర్ స్వగ్రామం జాన్‌బాద్ తండా కాగా, మహేష్‌ది కూసుమంచి మండలం తురకగూడెం, వీరిద్దరూ జాన్‌బాద్‌తండా వద్ద మున్నేరులో దిగి చేపలు పట్టడానికి ప్రయత్నించారు. ఈత రాకపోవటంతో మృతదేహాలు నీటిలో కొట్టుకుపోయాయి. మృతుల్లో వీరశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెయింటర్‌గా పనిచేస్తున్న మహేష్‌కు భార్య, ఏడాదిన్నర కుమార్తె కలరు. ఒకే సారి ఇరువురు మృతి చెందటంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద తరలివచ్చిన రెండు కుటుంబాల సభ్యులు, గ్రామస్థులతో అట్టుడికిపోయింది. యువకులు మృతిచెందిన సమాచారం తెలుసుకున్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవికిరణ్ మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి, మంత్రి ఆదేశాల మేరకు అత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యువకుడు మహేష్ ప్రమాదవశాత్తు మృతిచెందిన తీరు బాధాకరమని, ఆ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. వీరితో పాటు పాపటపల్లి సమీపంలోని నల్లవాగులో మృతిచెందిన మరో వ్యక్తి వీరశేఖర్ కుటుంబాన్ని సైతం పరామర్శించి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబసభ్యులను





ఓదార్చారు. సంఘటనా స్థలాన్ని ఎస్.ఐ. మాచినేని రవి సందర్శించి శవ పంచనామా నిర్వహించి పోస్టు మార్టం అనంతరం మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పొంగులేటి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికలు పంపిణీ



**కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె సప్నిరెడ్డి వివాహ ఆహ్వాన సందర్భంగా శుభలేఖలు,గోడ గడియారాలను డీసీసీబీ డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబుయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నెమలిపురితండా, హరిచంద్రపురంతండా, శ్రీరాంపురంతండా, కిష్టాపురంలో పంపిణీ చేశార గ్రామాల వారీగా పర్యటించి ప్రతి ఒక్కరూ వివాహ రిసెప్షన్‌లో పాల్గొని వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్,ప్రజా ప్రతినిధులు,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గుగులోతు సుందర్, సునీత, హచ్చా, కిషన్,రాంజీ, రాందాస్, హేమ్లా, బన్సీ నరేష్, రామ్మూర్తి, నర్సింహారావు, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.





## పొంగులేటి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికల పంపిణీ



**బోనకల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :**

బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా ఖమ్మంలో ఈనెల 17న జరిగే రిసెప్షన్‌కు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రిక, గోడ గడియారాలు గిఫ్ట్‌గా బీసీ కాలనీలో ప్రజలకు టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి గోడ గడియారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మనేని కృష్ణ, వై మురళి, కళ్యాణపు నాగేశ్వరరావు, ముత్తారపు వెంకటి, ముత్తారపు స్వామి, తమ్మరపు బ్రహ్మయ్య, ఇరుగు ఋషి, కొమ్ము స్వామిదాసు, జయరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సినిమా వీక్షించిన విద్యార్ధులు,అధికారులు



**మధిర, ఆగస్టు 9, ప్రభాతవార్త :**

స్వాతంత్ర వజ్రోత్సవాల్లో బాగంగా మంగళవారం మధిరలోని పలు సినిమా హాల్‌లో విద్యార్థుల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన గాంధీ చిత్రాన్ని వీక్షించారు. మధిర, ఎర్రుపాలెం మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్ధులకు మంగళవారం నుండి 13వరకు తిరిగి 16 నుండి 21వ తేదీ వరకు ప్రతి సినిమా హాల్‌లో మార్నింగ్‌షోను వీక్షించే అవకాశాలు కల్పించినట్లు వై ప్రభాకర్ తెలిపారు. మధిర సీఐ వడ్డేపల్లి మురళి, తహాశీల్దార్ రాంబాబు, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్, టౌన్, రూరల్, ఎస్సైలు సతీష కుమార్,నరేష్, వివిధ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి వీక్షించారు. విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర గురించి వివరించారు.

## సమగ్ర ఆరోగ్య సేవలు కంప్యూటరీకరణ చేయండి

**మధిర, ఆగస్టు 9, ప్రభాతవార్త :**



ప్రభుత్వ వైద్యశాలల్లో సమగ్ర వైద్య సేవలను ప్రజలకు అందజేస్తూ వాటిని కంప్యూటర్లు కనించరించాలని జిల్లా ఎన్‌హెచ్ఆర్ ఎం అధికారిణి నీలోహన సూచించారు. మంగళవారం మధిర ప్రభుత్వ సీహెచ్‌సీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపునేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నీలోహన, జిల్లా డేటా మేనేజర్ నాగరాజు ఆద్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. మధిర డివిజన్‌లో ఉన్న పీహెచ్‌సీ బనిగండ్లపాడు డా॥ రాజు, పీహెచ్‌సీ మాటూరుపేట వైద్యాధికారి డా॥ వెంకటేష్, పీహెచ్‌సీ దెందుకూరు వైద్యులు డా॥ శశిధర్,మధిర పీపీ యూనిట్ ఆద్వర్యంలో ఉన్నటువంటి ఎఎన్ఎం సిబ్బందికి ఎన్‌హెచ్ఎం ప్రోగ్రామ్స్ ఆయుష్ మాన్ భారత్ మిషన్‌లో భాగంగా అన్ని సమగ్ర ఆరోగ్య సేవలు ప్రజలకు అందించి ఇచ్చిన టార్గెట్‌లు పూర్తి చేసి 100శాతం రిపోర్ట్స్ కంప్యూటరీకరణ చేయాలన్నారు. సిబ్బందికి ఇచ్చిన ట్యాబులు పని చేసే విధానం పాస్వర్డ్ విధానం మొదలగు విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు వి కిరణ్‌కుమార్, బోనకల్ డేటా ఎంట్రీ ఆపరేటర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## పోడు గిరిజన గోడును అడ్డుకున్న పోలీసులు

పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:


ఆదివాసీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

రాష్ట్ర రాజధానిలో జరిగిన పోడు గిరిజన గోడు కార్యక్రమంలో భాగంగా ప్రగతిభవన్ ముట్టడికి వెళ్లిన గిరిజన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ శ్రీను నాయక్, భూక్యా రమేష్ నాయక్, భద్రు నాయక్, లాల్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. వీరిని ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహరం : కొత్వాల

పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:


మొహరం వేడుకల్లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు

శాంతి కోసం, సుపరిపాలన కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధులనరు మననం చేసుకుంటూ మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహరం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లీం సోదరుల ఆరాధ్య పండుగ అయిన మొహరం ను మంగళవారం పాత పాల్వంచ గడియకట్టలో పీరీలను ఊరేగింపు జరుపుతున్న సందర్భంగా కొత్వాల స్వగృహం వద్ద నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హజ్రత్ మౌలాలి పీర్ల నిర్వాహకులు భట్టు కల్యాణన, లక్ష్మణ్, షేక్ మున్నా, షేక్ అన్వర్, రాజా, వంశీ, భవాని, బన్ను, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ కేంద్రంలో కొమరంభీం ప్రాంగణంలో ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాల్వంచ డివిజన్, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ హక్కులు, సంస్కృతి పరిరక్షణ కోసం ఐకరాజ్యసమితి ఆధ్వర్యంలో 26 మంది స్వతంత్ర మానవ హక్కులు నిపుణుల కమిటీ ఆమోదంతో ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్ల్యూసీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండి రాజులు, మడకం శ్రీను, కల్తి నర్సింహారావు, పడిగ సత్యనారాయణ, కుంజా రాంబాబు, గొగ్గెల ఎల్లయ్య, మీసాల శంకర్, ముడిగ వీరస్వామి, వజ్జ రాజేశ్వరరావు, సంపత్‌కుమార్, బొల్లి సూర్యనారాయణ, మోడెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా ఆదివాసీ దినోత్సవం

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**- కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ బాబురావు**



జూలూరుపాడు, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రమైన జూలూరుపాడులో ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరంభీం విగ్రహాన్ని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విచ్చేసిన ఎంపీ బాబురావుకు ఆదివాసీలు సంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన జెండాను ఎగురవేశారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి, హైదరాబాద్ విముక్తికై నైజాం ప్రభువులను ఎదిరించిన గొప్ప ధైర్యవంతుడు కొమరం భీం అని కొనియాడారు. ఆదివాసీల సమస్యలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం అందజేశానని చెపాపరు. ఆదివాసీ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, పోడు సాగుదారులకు అందరికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలన్నారు. పోడుభూములు సాగు చేసుకుంటున్న ఆదివాసీలపై అటవీశాఖ అధికారులు, దాడులు చేస్తే తిరిగి దాడి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలపై అటవీ అధికారులు దాడులను వెంటనే నిలిపివేయాలని సూచించారు. రామకృష్ణ, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, నాయకులు వీరమల్లు, ఆరెం రామయ్య, వరలక్ష్మీ, యధళ్లపల్లి వీరభద్రం, కళాశ్రీ, తెల్లం నరసింహారావు, సోడెం శ్రీరాం, కోడెం సీతాకుమారి, తిరుపతయ్య, దొడ్డ అరుణలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ములకలపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:


నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ సేన మండల కార్యదర్శి సోడె శ్రీనివాస్, జేఏసీ నాయకులు మడకం సిరుమప్ప, కోండ్రు సుందర్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి గౌరీ నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల బ్రతుకులను మార్చాల్సింది పోయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ చట్టాలను కాలరాస్తున్నాయని ఆరోపించారు. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగులో ఉన్న పోడు భూములకు తక్షణమే హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఎంపీపీ మాట్ల నాగమణి, సర్పంచ్‌లు కారం సుధీర్ కుమార్, బైట రాజేష్, వాడే నాగరాజు, ఎంపీటీసీ పోడియం వెంకటేశ్వర్లు, ఆదివాసీ సేన జిల్లా కన్వీనర్ ఊకె రవి పాల్గొన్నారు.

## డ్రైనేజీని శుభ్రం చేయించిన ఉప సర్పంచ్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ నుంచి వస్తున్న మురుగునీటితో పంచాయతీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ డ్రైనేజీని శుభ్రం చేయించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్టు, చెత్తాచెదారం మొత్తం తొలగింపజేశారు. కాలువలు నిండిపోవడంతో రోడ్లపైకి వరదనీరు చేరుతోంది. దీంతో పాదచారులు, వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉప సర్పంచ్ పారిశుధ్య పనులుచేయించారు.


డ్రైనేజీని శుభ్రం చేయిస్తున్న ఉప సర్పంచ్

## క్రీడా పాఠశాలలో సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ విద్యార్థి

జూలూరుపాడు, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

మండలంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి మందిరికల రాంచరణ్ కిన్నెరసాణిలోని మోడల్ క్రీడా పాఠశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా సీటు సాధించిన విద్యార్థిని ఎస్సై పోటు గణేష్ అభినందించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. ప్రాథమిక విద్యలో చూసి చదవగలిగి చూడకుండా రాయలిగే విధంగా విద్యార్థులను తయారు చేయగలిగితే వారిలో విద్యపై మరింత ఆసక్తి పెరిగి రాణించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తిరుపతిరావు, వాంకుడోత్ వెంకన్న, హలావత్ నరసింహారావు, అశోక్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

ఆళ్లపల్లి అగస్టు09ంరపభాతవార్త:

మండలంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు మంగ్లవారం అంగరంగా వైభవంగా ఆదీవాసీ సాంప్రదాయాలతో ఆళ్లపల్లి బస్టాండ్ సెంటర్ నుండి రైతువేదిక వరకు ప్రదర్శలనతో కొమ్ము నృత్యాల వాయిద్యాల నడుమ పాటలుపాడుతూ సాంస్కృతిక సంబరాలతో బస్టాండ్‌సెంటరో ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కొమరంభీం కి పూలమాలలు వేసీ నివాళులరింపంచారు. అనంతరం కొమరంభీం గద్దె వద్ద ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కొమరంభీంకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతువేదికలో సమావేశం ఎర్పాటు చేశారు.ఈ సమావేశంలో



ఎంపీపీ మంజుభార్గవి,జెడ్‌పీటీసి కొమరం హనుమంతు మాట్లాడుతూ ఆదివాసులు అందరం ఐక్కంగా ఉండాలని మన మండలంలో మన ఆదివాసులకు పోడుభూమి సమస్యలు ఉన్నాయని మనం కలిసికట్టుగా ఉండి పోడు సమస్యకోసం పోరాడాలని పిలుపునిచ్చారు.మన ఆదివాసి హక్కులు చట్టాలను మన పిల్లలకు అవగాహన కల్పి ంచాలని అన్నారు. అనంతరం రాయిపాడు గ్రామంలో వ్యవసాయ రైతులు పోడుభూముల్లో వేసుకున్న పంటను ద్వంసనం చేసిన టేకులపల్లి రేంజర్ పై చర్యలు తీసుకోవాలని లేనియడల ఆదివాసులు ఉద్యామాలు పోరటాలు ఆగవని వారన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ అద్యక్షుడు. సాయం నర్సింహారావు,కోప్రీటీవ్ చెర్మెన్ గొగ్గలరామయ్య సర్పంచులు మెస్సు కొటేశ్వరావు,శంకర్‌బాబు, గౌరబోయన సుబ్బారావు,మాజి ఎంపీపీ పెనగట్ల పాపరావు,,టీపిటీఎప్ జిల్లా ఉపాద్యక్షులు జోగ రాంబాబు ఆదివాసి నాయకులు పాల్గోన్నారు.

# జాతీయ జెండాల పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే

*పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
భారత స్వతంత్ర వజ్రోత్సవాలు పురస్కరించుకొని ఇంటింటికీ జెండాలు పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మున్సిపాలిటీలో తొలి జెండాను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు అందించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వామి, పాల్వంచ పట్టణ ఎస్సైలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు తొలి జెండాను అందజేస్తున్న కమిషనర్

## దివ్యాంగులపై సానుభూతి కన్నా... సహకారమే మిన్న...

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

దివ్యాంగులపై సానుభూతి కన్నా సహకారమే మిన్న అని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు గడల శ్రీనివాసరావు అన్నారు. మంగళశారం జిల్లాకు వచ్చిన ఆయన దివ్యోత్సవం కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఈ వేడుకలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, మాలోత్ జగ్గుదాస్, కాటి నాగేశ్వరరావు, మేడి ప్రవీణ్‌కుమార్, కళాబాబు, రెడ్డి లింగయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీల దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*


ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

మండలంలోని కొమరంభీం కాలనీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నర్విహించారు. పూనెం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు దాదా ముఖ్య అతిథిగా పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర దేశం ఓ పక్క వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఈ కాలంలో కూడా కలుషిత నీరు, దోమకాటు వల్ల ఆదివాసీలు మృత్యువాత పడుతున్నారని, నేటికీ పురిటి నొప్పుల బాధతో రోడ్డు రవాణా సౌకర్యం లేక ఆదివాసీ గర్భిణీలు, బాలింతలు చనిపోతున్నారని అన్నారు. పాలకులు ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి కృసి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొడయం బాలరాజు, వర్సా లక్ష్మణ్, సర్పంచ్‌లు తాటి పద్మ, చింతా సుజాత, ఉప సర్పంచ్ చింతా నాగమణి, తాటి బాలకృష్ణ, పోలెబోయిన వెంకట్, సనప కోటేశ్వరరావు, ఎట్టి శ్రీను, వంక పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీల దినోత్సవం

*పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని కుర్సం రమేష్‌దొర, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, సోయం సత్యనారాయణ, బాడిశ బిక్షం, ఆరెం ప్రశాంత్, పృద్వీ, వాసం ప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పాల్వంచలోని కుంటినాగులగూడెం గ్రామంలో ఆదివాసీ జెండాను ఎగురవేశారు. కొమరం భీమం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుంటి నాగులగూడెం నుంచి దమ్మపేట సెంటర్, పాత పాల్వంచ, పాల్వంచ శాస్త్రీ రోడ్ మీదుగా ఇందిరా కాలనీ, కొమరంభీం హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చుంచు రామకృష్ణ, వాసం రామకృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధిని విస్మరించిన పాలకులు

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*


నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ప్రస్తుత పాలకులు గిరిజనుల అభివృద్ధిని విస్మరించారని, ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మంగళవారం ఎలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆడవిబిడ్డల ఆరాధ్యులు కొమరంభీం, బిర్సాముండా, సేవాలాల్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రరభుత్వాలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ నాయక్, నగేష్, బానోత్ చందర్, శ్రీను, తేజా నాయక్, పాల్గొన్నారు.

## యానంబైలులో ఆదివాసీ దినోత్సవం

*పాల్వంచ రూరల్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*


వేడుకల్లో పాల్గొన్న ఆదివాసీ నాయకులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని పాయకారి యానంబైలు గ్రామంలో నిర్వహించారు. ఆదివాసీ యువకులు, గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి సుగుణ ఆధ్వర్యంలో కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

*పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొని కొమరంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదివాసులు హక్కులు పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని, 1994 ఐకరాజ్యసమితి ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, బద్ది కిషోర్, రాంనాయక్, వాసం రామకృష్ణ దొర, వసంతరావు, రమేష్‌లు పాల్గొన్నారు.






## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

*చంద్రుగొండ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*


నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివాసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ సీనియర్ నాయకుడు బేతి సోమయ్య గారిచే జెండా ఆవిష్కరించారు. పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ... ఆదివాసీలకు తరతరాలుగా వస్తున్నటువంటి సంప్రదాయ, సంస్కృతి ఆ నాటి నుంచి ఈనాటి వరకు వారసత్వంగా కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్న ఇప్పటి వరకు అమలులో లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, ఎస్సై విజయలక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు, సాబీర్ హుస్సేన్, ఉప్పతల ఏడుకొండలు, భూపతిశ్రీను, లంకా నర్సింహారావు, సాంబశివరావు, ఇనుముల పిచ్చయ్య, వీరన్న, కన్నయ్య, పద్దం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపై జాతీయ జెండాను ఎగురవేసిన టీబీజీకేఎస్

*చుంచుపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో ఉన్న పాలలచ్చమ్మ గ్రౌండ్ పక్కన ఉన్న వజ్రాల గుట్టపై వజ్రోత్సవాలు నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. గోపు కుమార్, మోహన్‌రెడ్డి, గౌతమ్, ఆముదాల అనీల్, ఉమర్, హానోక్ రాజ్, హనుమంతు, కవిరాజు, ప్రదీప్, నాగభూషణం, హమీద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, డాక్టర్ రాము, చిన్ని, అంతడుపుల శివ, బాచీ, రమేష్, నర్సి, మంతెన నర్సి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మృతికి సంతాపం

*చుంచుపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
మాజీ ఎంపీపీ కట్టా ప్రభావతి అనారోగ్యంతో మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలో మృతి చెందింది. కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ఆంతోటి రాజు, శనగ లక్ష్మణ్, గడ్డం సురేష్, సుండు రఘునాథ్, బాబులు నివాళులర్పించారు.


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# పివోకు ఒకనెల జీతం లేకపోతే ఎలా ఉంటుందో తెలుసా..?

**13నెలలుగా జీతాలు రానీ**

**అభాగ్యుల ఆవేధన**

**సెప్టెంబర్ 1 నుండి సమ్మెకు సిద్ధం**

**ఆశ్రమాల్లో వంటా వార్పులకు స్వస్తి**

*దమ్మపేట రూరల్,ఆగష్టు9 ప్రభాతవార్త :*

ఒక్క నెలపాటు జీతాలు తీసుకోకుండా పివో పనిచేస్తే, మా బాధలు తెలుస్తాయి. జీతాలు సక్రమంగా ఇవ్వకుంటే మండలంలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో సెప్టెంబర్ మొదటితేదీ నుండి వంటావార్పు కార్యక్రమాలు చేపట్టబోమని రోజువారీ వర్కర్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలంగాణ గిరిజన వసతిగృహాలు మరియు పాఠశాలల డైలీవేజ్ వర్కర్ల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ఇ.మంగీలాల్ తెలిపారు. గత 13 నెలలుగా పైసా జీతం లేకుండా అర్ధాకలితో తమకుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేధన చెందారు. అప్పులు చేసిన చోట చేయకుండా రోజులు గడుపుతున్నామని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సరం కరోనా సమయం నుండి నేటికి ఇంతవరకు రోజువారీ కూలీలుగా ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు వంటలు చేసి మూడు పూటలా భోజనాలు వడ్డిస్తూ, విద్యార్థుల ఆకలిని తీరుస్తున్నామే గానీ



తన స్వంత కుటుంబాల ఆకలిని తీర్చలేక ,అర్ధాకలితో కాలం వెళ్ళదీస్తున్నామని ఆవేధన చెందారు. భద్రాచలం ఐటిడిఏ పరిదిలో ఉన్న ఆశ్రమ గిరిజన పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు 13 నెలలుగా జీతాల అంశాన్ని గాలికివదిలేసి వెట్టిచాకిరి చేయించుకుంటూ బానిసల్లా చూస్తున్నారని అవేధన చెందారు.

**సోమవారం జిల్లా కలక్టర్ కు వినతి :**

గ్రీవెన్స్ డే లో జిల్లా కలక్టర్ అనుదీప్‌కు వినతి పత్రం అందించామని వర్కర్ల సంఘం నాయకులు తెలిపారు. అంతకుముందు జూన్ నెలలో భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో పివో ను కలువగా ఉన్నతాదికారుల దృష్టికి సమస్యను తీసుకువెళతామన్నారు తప్ప. పట్టించుకోలేదని అవేధన చెందారు. డిడి రమాదేవి కి తమ సమస్యలను వివరించగా బడ్జెట్ లేదు, వచ్చాక చూద్దామని చాలా తేలికగా కొట్టిపారేశారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మూడు పూటల తాము కడుపునింపుకోకండా, తాము నమ్మిన ప్రభుత్వ ఉద్యోగం కోసం , ప్రభుత్వ అదికారుల పనితీరు బయటపడకూడదనే మంచి ఆలోచనతో ఇప్పటి వరకు తమ గోడును ఎవరికి వివరించలేదని, తమకు అండగా ఉండాల్సిన అధికారులే చూద్దాం, చేద్దాం అంటూ నిర్లక్ష్యంగా తమను పట్టించుకోనప్పుడు సమస్యలనె బహిర్గతం చేయాల్సివచ్చిందని ఆంధోళన చెందారు.

**సెప్టెంబర్ 1 నుండి సమ్మెకు సిద్ధం**

13 నెలలుగా జీతాలు రాకపోయినప్పటికి ఇంటి అద్దెలు , గ్యాస్ బిల్లులు, కరెంట్ బిల్లులు, ఆరోగ్య సమస్యలు, కిరాణా, ఇలా అన్ని ఖర్చులకోసం అప్పులు చేసి, జీతాలు కోసం ఎదురుచూపులు చూస్తున్న తమకు ఉన్నతాధికారులనుండి సరైన స్పందన లేదని, ఐటిడిఏ పివో, డిడి, జిల్లా కలక్టర్ సక్రమంగా స్పందించకపోతే వచ్చే నెల సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశా లలు, వసతి గృహాలల్లో వంటలు, వడ్డించటాలు ఉండవని, సమ్మెకు సిద్ధంగా ఉన్నామని డైలీ వేజ్‌వర్కర్లు పత్రికా ముఖంగా అదికారులను కోరారు. వారిలో జిల్లా అద్యక్షుడు ఇ. మంగీలాల్, వెంకన్న, దాస:, బుచ్చన్న, శ్రీను, నాగేశ్వరరావు, సుబ్బారావు, నాగమణి తదితరులున్నారు.

## భక్తి శ్రద్దలతో మొహరం వేడుకలు

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



పట్టణంలో మొహరం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని నెం.2బస్తీలోని హుసేన్ హుస్సేన్ నాలా హైజర్ ఆస్తాన్‌లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఊరేగింపుగా బయల్దేరారు. కేవలం నెం.2బస్తీలోనే కాకుండా పట్టణంలోని అన్ని, ఇందిరానగర్, స్టేషన్ బస్తీ, సబ్‌జైల్ బస్తీ, సూపర్ బజార్ ఏరియాలతో పాటు వివిధపాంతాల్లో మొహరం వేడుకలను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. వాస్తవానికి మొహరం ఎందుకు జరుపుకుంటారంటే నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్‌ను రాజ్యాధికారిగా తదనంతరం నియమించాడు. ఇస్లామియా ధర్మశాస్త్రాన్ని అనుసరించి సంప్రదింపులతో సమస్యలకు పరిష్కారమని భావించి చర్చల కోసం ఇమామ్ హుస్సైన్ రాజధాని కుఫాకు బయల్దేరాడు. పాషాణ హృదయుడైన యజీద్‌కు విషయం తెలసి హుసేన్‌ను మార్గమధ్యమంలో అడ్డుకుని అడ్డుకునేందుకు యత్నించాడు. యాజీద్‌ను రాజుగా అంగీకరించమని హెచ్చరించినప్పటికీ ఏమాత్రం ఒప్పుకోలేదు. ఆసమయంలో హుసేన్ వెంట కుటుంబ సభ్యులతో కలసి మొత్తం 72 మంది హుసేన్ వెంటనే ఉన్నారు. ఈ క్రమంలో యుద్దంలో పాల్గొన్న హుసేన్ కుటుంబం వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలను కోల్పోయారు. ఈ క్రమంలో హుసేన్ ఒక్కరే ప్రాణాలతో ఉండగా పదోరోజు నమాజ్‌కు వెళ్లివస్తానని శత్రువుడిని కోరగా అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి వెంటనే అతనిని సైతం వెన్నుపోటు పొడిచారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పదిరోజుల పాటు మొహరం విషాధ ధినాలుగా నిర్వహిస్తూ వస్తున్నారని పలువురు ముస్లీంలు పేర్కొన్నారు. ఏది ఏమైనా వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన వారికి భారతీయులు ఎప్పుడూ పూజిస్తూనే ఉంటారనేందుకు మొహరం సైతం ఓ ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

## అంబులెన్స్‌లను ప్రారంభించిన కలెక్టర్

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



జిల్లాలోని చంద్రుగొండ, ఇల్లెందు మండలాలకు మంజూరు చేసిన నూతన అంబులెన్స్ వాహనాలను మంగళవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రారంభించి వైద్యశాఖకు అప్పగించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ ఇల్లెందు మండలాల్లోని అంబులెన్స్ వాహనాలు తరచూ మరమ్మతులకు గురికావడం వల్ల అత్యవసర సేవలకు అంబులెన్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నూతన వాహనాలు మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వం నూతన అంబులెన్స్ మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. ఈ నూతన వాహనాలు మంజూరు వల్ల అత్యవసర వైద్య సేవలకు ప్రజలను తరలించడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. డీఎంహెచ్‌వో దయానందస్వామి, 108 కో ఆర్డినేటర్ దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

## గాంధీ సినిమాను వీక్షించిన కలెక్టర్, ఎస్పీలు

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*

స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు గాంధీ సినిమా ప్రదర్శన కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఎస్పీ వినీత్‌లు మండల కేంద్రంలోని పూర్ణ థియేటర్‌లో విద్యార్థులతో కలిసి సినిమాను చూశారు. ఏర్పాట్లను చూసి అధికారులను, థియేటర్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.



# సింగరేణి స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి ఇల్లెందు 24 ఏరియాలో మొహర్రం నాడు సింగరేణి కాలరీస్ ఇల్లెందు ఏరియా స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణిచిన అధికారులు, ఉద్యోగులకు ఇల్లెందు ఏరియా ఇన్‌ఛార్జి జీఎం బండి వెంకటయ్య, ఇతర అధికారులు మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి జీఎం వెంకటయ్య మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లెందులో 37 మంది పురుషులు, 6గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది గని ప్రమాదంలో మృతి చెందారని తెలిపారు. ఆరోజుల్లో సింగరేణిలో పనిచేయడానికి ఎవరూ ముందుకు రాని పక్షంలో ప్రాణాలకు ఇలువ ఇవ్వని ఇతర రాష్ట్రంలో నివశించే ఉత్తరప్రదేశ్ నుంచి తీసుకొచ్చి బొగ్గు వెలికితీసే పనులకు వాడుకున్నట్లు తెలిపారు. 43 మందిలో ఆరుగురు పాసి కులస్తులు అసువులు బాసినట్లు సింగరేణి చరిత్ర చెబుతుందన్నారు. ఇందులో భృాగంగా ప్రతి ఏటా వారి జ్ఞాపకార్థం మొహర్రం నాడు గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. నాడు వారు వేసిన బాటలు నేటి భావితరానికి నాంధి అయిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలలో ఉన్న సింగరేణి సంస్థ నేడు బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు వెళ్తుందని



తెలిపారు. ఆనాడు 1886లో డాక్టర్ కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లెందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొన్నారని, అప్పుడు ఉన్న బ్రిటిష్ దక్కన్ కంపెనీ పేర 1889లో ఇల్లెందులో బొగ్గు తవ్వకాలు ప్రారంభించి మొట్ట మొదటిసారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49 సంవత్సరాలు పనిచేస్తూ ఉన్న క్రమంలో దురదుష్టవశాత్తు 1938 మార్చి 12న పెద్ద ప్రమాదం సంభవించిందని వివరించారు. ఆనాడు బ్రిటిషర్స్ కింగ్‌సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ స్ట్రట్ ఇంక్లైన్‌కు దగ్గరగా 100 మీటర్ల లోతులో ఉన్న దానిని 1937లో ప్రారంభించి 9 నెలలుగా పనిచేశారని తెలిపారు. ఆ సమయంలో ఈసాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేసేవారన్నారు. ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పై నుంచి బోర్వెల్ వేసి దాని ద్వారా మట్టి నీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938 మార్చి 12న రాత్రి 11 గంటల ప్రాంతంలో గనుల మేనేజర్ ఆర్ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలోఓ పని జరుగుతున్న సమయంలో పెద్ద బండ కూలడంతో కార్బన్ మోనాక్సైడ్ బయటకు వచ్చి గోడలు పడిపోయాయన్నారు. అదే సమయంలో అక్కడ పనిచేసే ఉద్యోగులు విషవాయువును పీల్చి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం మొహర్రం పండుగ రోజు సెలవుదినంగా, ఇల్లెందు ఏరియాలో శుక్రవారం వారంతపు సెలవు దినంగా ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో అధికారుల సంఘం ప్రతినిధి పసుల రమేష్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, ఏజీఎం (ఇఇ) గిరిధరరావు, పర్యావరణాధికారి ధనుంజయరెడ్డి, సెక్యూరిటీ అధికారి వి.అంజిరెడ్డి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ సత్యనారాయణపాసి, ఉద్యోగులు రమణారెడ్డి, ఎస్‌వి రమణ, అమ్మ సుధీర్, ప్రభాకర్, కుమార్‌సింగ్, మేకల శంకర్, తిరుపతిలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

*పినపాక, ఆగస్టు 9, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు,టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఏడూళ్ల బయ్యారం ఎక్స్‌రోడ్డులోగల కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి చెందాలంటే ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తూ మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. గిరి వికాస్ పథకం కింద ఐటీడీఏ నుంచి చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయానికి కావాల్సిన బోర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలలో ఆదివాసీలు గిరిజన సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ, గిరిజన సంఘాల నాయకులు గొగ్గల రామకృష్ణ, కొమరం శ్రీను, సారయ్య, తోలెం శ్రీనివాసరావు, ఉపాధ్యాయ జేఏసీ నాయకులు పోలిబోయిన సునీల్, పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## హర్ ఘర్ పర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన కమిషనర్

కార్పొరేషన్ ఆగస్టు 9 ప్రభాతవార్త



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 53వ డివిజన్‌లో గల గట్టయ్యసెంటర్ ప్రాంతంలో హర్‌ఘర్‌పర్ తిరంగా కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య 75వ దినోత్సవ వజ్రోత్స వాల్లో భాగంగా ఇంటింటికి జాతీయపతాకాన్ని ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్స వాన్ని జరుపుకోవాలని సూచించారు. జాతీయ జెండాను ఎగురవేసే టప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఎగురవేసే విధానాన్ని కమిషనర్ వివరించారు. అన్ని గృహాలకు జెండాలు అందజే యాలని సిబ్బందికి కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, సుడా జేపీవో ఇటికాల భాస్కర్, ఇటికాల వజ్రమ్మ, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

ఖమ్మంక్రైం ఆగస్టు 9 ప్రభాతవార్త

తెలంగాణ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఎస్.ఐ. ఉద్యోగాలకై నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షను సరిగా రాయలేదని మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖమ్మం నగరంలో మంగళవారం వెలుగుచూసింది. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన అరిగెల రాజప్రకాష్, భార్య కవిత ఇద్దరు డిగ్రీ చదువుకుని ప్రేమించుకుని మూడునెలల క్రితమే వివాహం చేసుకున్నారు. అనంతరం ఖమ్మంలో ఇల్లు అద్దెకు తీసుకుని పోలీసు ఉద్యోగాలకు కోచింగ్ తీసుకుంటున్నారు. మూడునెలలుగా నగరంలోనే కోచింగ్ తీసుకుంటున్న వీరు ఈనెల 17వ తేదీ ఆదివారం నిర్వహించిన ఎస్.ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యారు. రాజప్రకాష్ ఇంటికి వచ్చిన దగ్గర నుండి తను రాత పరీక్ష సరిగా రాయలేకపోయానని, ఎస్.ఐ. ఉద్యోగానికి ఎంపిక కానని మానసికంగా వేదనకు గురవుతున్నాడు. సోమవారం రాత్రి 8గంటల సమయంలో భార్య స్నానం చేసేందుకు వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేనిది గమనించి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య స్నానం చేసి వచ్చి తలుపు కొట్టినప్పటికీ తీయకపోవడంతో అప్పటికే ఫ్యానుకు ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు తీశారు. వెంటనే రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించటంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని క్రిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లిదండ్రులు ఇద్దరూ కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. మృతుని బాబాయి అరిగెల పురుషోత్తం ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలోని 4లక్షల 66వేల ఇండ్లకు ప్రతి ఇంటికి జెండా పంపిణీ

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్ట్ 9

భారత స్వాతంత్ర్య వజ్రోత్స వాలను పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ వద్ద ఇంటింటికి జెండా పంపిణీని జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 4లక్షల 66వేల ఇండ్లకు ప్రతి ఇంటికి జెండా పంపిణీ జరిగేలా పకడ్బందీ కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డీఆర్వో శిరీష, డీఆర్డీవో విద్యాచందన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో ప్రబలుతున్న వ్యాధులు

**మూలుగుతున్న జ్వరపీడితులు**

**ఎక్కడ చూసిన దోమలు, దుర్గంధం**

**వి.వి.పాలెంలో ప్రబలిన డెంగ్యూ**

**అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

రఘునాథపాలెం ఆగస్టు 9 ప్రభాతవార్త



పల్లెల్లో వ్యాధులు ప్రబలుతున్నాయి. ఎక్కడ చూసినా మురికి కాల్వల్లో దుర్గంధం వెదజల్లుతుంది. ఎడతెరిపి లేకుండా వర్షాల ప్రభావం వల్ల ఎక్కడ చూసినా జ్వరపీడితులు మూలుగుతున్నారు. ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు జలుబు, జ్వరాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తున్నారు. ఖమ్మం నియోజకవర్గంలోని ఏకైక మండలం రఘునాథపాలెం. ఈ మండలంలో అత్యధిక శాతం గిరిజనులు నివసిస్తున్నారు. మంగళవారం వి.వెంకటాయపాలెం గ్రామంలో డెంగ్యూ ప్రబలటంతో ఆ గ్రామాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. గ్రామంలో ఎంతమంది నివసిస్తుంది, ఎవరెవరు జ్వరాల బారిన పడిన వాటి వివరాలను ఆమె సందర్శనలో అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో ఇరువైపులా డ్రైనేజీలో దుర్గంధం పేరుకుపోయి నీటి నిల్వలు ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె అక్కడికక్కడే నీటి నిల్వలకు అడ్డుగా ఉన్న అవరోధాలను స్వయంగా పగలగొట్టించి నీటి మళ్లింపుకు చర్యలు తీసుకున్నారు. గ్రామం మొత్తం కలియతిరిగిన ఆమె చుట్టుముట్టిన మహిళలు, గ్రామస్థులు వర్షాకాలంలో తాము పడుతున్న ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. ఇళ్ల ముంగిట్లో నీటి నిల్వ ఉన్న సిమెంటు కల్వర్టులను సైతం ధ్వంసం చేయించి నీటి సరఫరా పునరుద్దరణకు చర్యలు తీసుకున్నారు. జోరున వర్షంలో సైతం ఆమె పర్యటనలో కాల్వల వెంట పూడికి పోయి ఉన్న చెత్తా చెదారం, మురికికూపంగా ఉన్న అంతర్గత వీధులను సైతం పరిశీలించారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ డ్రై ఫ్రైడేను తూతూ మంత్రంగా నిర్వహించి వర్షాకాలం రోజుల్లో పట్టించుకోకపోటం వల్ల రోగులు అవస్థలు పడుతున్నారు. ఒక వైపు పంచాయతీల్లో నిధులు లేవన్న సాకుతో కేవలం బ్లీచింగ్ పౌడర్ చల్లి చేతులు దులుపుకోవటం తప్పా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు. అదనపు కలెక్టర్ పర్యటనలో ఎంపీడీవో రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ స్రవంతి, సర్పంచ్ మాధవి, కార్యదర్శి ఉపేందర్, ఎ.ఎన్.ఎం.లు, ఆశావర్కర్లు, వైద్య ఆరోగ్య శాఖ బృందం వి.వెంకటాయపాలెం గ్రామంలో ప్రబలిన డెంగ్యూ ఐదు పాజిటివ్ కేసులను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

# డ్రైనేజీ కోసం త్రవ్వారు.. బురదమయం చేశారు

**నిమ్మతోట రహదారి రచ్చ రచ్చ**

**ప్రజల కష్టాలు పట్టించుకోని అధికారులు**

**తక్షణమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలంటూ ప్రజల వేడుకోలు**

కార్పొరేషన్ ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రజల కష్టాలు వారికి పట్టవు. ఎవరెటుపోతే మాకేంటి, డ్రైనేజి తవ్వామా.. రోడ్డు పై పోశామా.. అంతే వర్షాలు దండిగా కురుస్తున్నా రోడ్డుపై పోసిన మట్టి చిందరవందరగా మారుతున్నా వారికి కనిపించదు. కార్పొరేషన్ పరిధిలో పనిచేసే సదరు కాంట్రాక్టర్ మాత్రం డబ్బులు దండుకునే కార్యానికి శ్రీకారం చుడుతూ అంతా నాఇష్టం అనే రీతిలో వ్యవహారించటవే వివాదానికి కారణమవుతుంది. ఉన్నతాధికారులు కొరఢా ఝులిపిస్తేనే అక్కడి సమస్య పరిష్కారం అయ్యేట్లు కనిపిస్తుంది. లేదంటే ప్రజలే తిరుగుబాటు చేయాల్సిన దుస్థితికి ఇక్కడి పరిణామాలు దారితీస్తున్నాయి.



నగరంలోని 18వ డివిజన్‌లో నిమ్మతోటకు వెళ్లే రహదారి వెంట డ్రైనేజీ కాల్వకోసం వారం రోజుల క్రితం సిమెంట్ పైపును అమర్చేందుకు మున్సిపల్ సిబ్బంది గుంటలు తవ్వి తవ్విన మట్టిని రహదారిపై పోశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మీద పోసిన మట్టి వల్ల నీరు నిలిచి మట్టి అంతా బురదమయం అయ్యి రహదారి మొత్తం అస్తవ్యస్తంగా మారి కాలుతీసి కాలుపెట్టే విధంగా లేకపోవడంతో ద్విచక్రవాహనాలు, సైకిళ్లు, బురదలో దిగబడిపోవటమే కాక పాదచారులు నడిస్తే పాదంమొత్తం దిగబడిపోయే పరిస్థితి ఏర్పడింది. నిమ్మతోట ప్రజలకు ఆదే రోడ్డు నిత్యం ఉపయోగించే రోడ్డు కావటం ఆరోడ్డు నుంచే మెయిన్‌రోడ్డుకు వెళ్లాల్సి ఉండటంతో ప్రజలు తమ దైనందిన కార్యక్రమాలకు ఎటూ వెళ్లలేని దుస్థితి దాపురించింది. ఇంత జరుగుతున్నా ఇటువైపు ఏ అధికారి వచ్చి తమ గోదును వినే పరిస్థితి లేకపోయిందని అక్కడి వాసులు వాపోతున్నారు. ఖమ్మం నగరంలో ఉండి మున్సిపల్ అధికారులు, కనీసం డ్రైనేజీ కార్మికులు వచ్చి చూసిన పాపానపోలేదు. తవ్విన మట్టిని రోడ్డుపై పోసి నిర్లక్ష్యంగా వదిలేసి వెళ్లటంతోనే ఆరోడ్డు అంతా బురదమయం అయ్యిందని తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అదే రోడ్డులో డ్రైనేజీ కూలిపోయి దాదాపు నెలరోజులు అవుతున్నా అక్కడి ప్రజాప్రతినిధి కానీ, అధికారులు కానీ కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు.




# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని కరకగూడెం మండలం తుడుందెబ్బ కమిటీ ఆద్వర్యంలో ఆదివాసీ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాపురం క్రాస్ వద్దగల కుమురంభీం విగ్రాహానికి మంగళవారం ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదివాజీ జెండాను ఆవిష్కరించి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ రేగా కాళిక, ఆదివాసీ నాయకుల తధితరలు పాల్గొన్నారు

**ఏఎన్ఎం సత్యవతి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కరకగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఏఎన్ఎం సత్యవతి కుటుంబాన్ని మంగళవారం ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పరామర్శించి ఆమె పార్ధివదేశానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయనవెంట స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని మంళవారం హిందూ ముస్లింలు సోధర భావం వ్యక్తం చేస్తూ కరకగూడెం మండలంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహరం వేడుకలను నిర్వహించారు,ఈ సందర్భంగా కరకగూడెం, గొల్లగూడెం గ్రామలలో పండగా వాతావరణం నెలకొంది. మొహరం వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో కుల మతాలకు అతితంగా మత భేదాలు లేకుండా వారి మొక్కులను చెల్లించుకున్నారు.

## లాలయ్యకు ఘన నివాళులు

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 09 ప్రభాతవార్త*



మణుగూరు మండలం రామానుజవరం శ్రీ కృష్ణాపురం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త కమ్మకట్ల లాలయ్య(70) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసు కున్న రామానుజవరం సర్పంచ్ బాడిశ సతీష్,సిపిఐ పార్టీ అక్కి నరసింహరావులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్‌రావు,వెంకటేశ్వరరావు,రమేష్,కమ్మకట్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

*అశ్వాపురం,ఆగష్టు09,ప్రభాతవార్త.*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మంగళవారం మండల ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చింతిర్యాల క్రాస్‌రోడ్డు సమీపంలోని ఆదివాసీభవన్ వద్ద తుడుందెబ్బ మండల అధ్యక్షులు తంగెళ్ళ భద్రయ్య ఆదివాసీ జెండావిష్కరణ చేశారు.కొమర ం భీం విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కల్లూరి జయబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అక్కడినుండి ఆదివాసీ ఉద్యమ నినాదాలతో,కొమ్మునాట్యంతో అశ్వాపురం ప్రధానకూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ మండల అధ్యక్షులు పొడియం అనిల్‌కుమార్,ఆదివాసీ ఉద్యోగ సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాయం సర్వేశ్వరరావు,తుడుందెబ్బ మండల అధ్యక్షులు తంగెళ్ళ భద్రయ్య,మండల సర్పంచులు పాయం భద్రమ్మ,తాటి సుజాత,కుంజా రామారావు,బట్టా సత్యనారాయణ,కల్లూరి లక్ష్మీనారాయణ,పర్శిక రాజమ్మ, ఉద్యోగసంఘాల నాయకులు బట్టా నాగేశ్వరరావు,తాటి హనుమంతరావు, పూనెం వెంకటేశ్వర్లు,జిమ్మ వెంకటేశ్వర్లు,ఇర్పా వెంకటేశ్వర్లు,ఆదివాసీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## సంస్థ కోసం అహర్నిశలు కష్టపడేవారినే ఉత్తమ కార్మికులుగా ఎంపికచేయాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు09:*



సింగరేణి సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు కష్టపడి పనిచేసేవారినే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయాలని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం పీవీకాలనీలోని కేఎల్.మహేంద్ర భవన్‌లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో మంచిప్రతిభ కనబరిచిన కార్మికులకు ఉత్తమ కార్మికులుగా అవార్డు ఇస్తే ఎంతగానో ప్రోత్సహించినట్లు, అప్పుడే అవార్డుకు కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. టీబీజీకేఎస్ గెలిచిన తర్వాత కష్టపడి పనిచేసే కార్మికులకు కాకుండా మణుగూరు ఏరియాలో వారు సూచించినవారికే యాజమాన్యం ఉత్తమకార్మికులుగా ఎంపికచేసి అవార్డులు ఇస్తుందన్నారు. దీంతో కష్టపడిపనిచేసే కార్మికులను అవమానపరిచినట్లు, కించపరిచినట్లుగా ఉంటుందన్నారు. ఈ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కష్టపడి పనిచేసేవారినే ఉత్తమ కార్మికులుగా ఎంపికచేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జాయింట్ సెక్రటరీ ఎండీ.నజీరుద్ధీన్ బాబా, రామనర్సయ్య, ఎస్కే.సుభాని, ఆవుల నాగరాజు, గుంపెనపల్ల శ్రీనివాసరావు, జి.రవి, యోహాన్, భీమ్‌సేన్, బి.భాస్కర్ పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు ఆపన్నహస్తం

*అశ్వాపురం,ఆగష్టు09,ప్రభాతవార్త.*

ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళవారం మొండికుంట కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో గోదావరి వరద బాధితులకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె ఉపేందర్,ఉపాధ్యక్షులు డి రాంబాబు చేతులమీదుగా 15క్వింటాళ్ళ బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరదలకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని,అలాంటి వారికి కష్టకాలంలో అండగా నిలవడం సాటిమనిషిగా ప్రతిఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటి అధ్యక్షులు రవి,ఉపాధ్యక్షులు మోహన్,జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు,ట్రెజరర్ జోషి,కమిటిసభ్యులు పాల్గొన్నారు.




## విద్యార్థుల కోసం దేశభక్తి సినిమాల ప్రదర్శన

*మణుగూరు రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త*



స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ఆరు ప్రభుత్వ యూపిఎస్,జడ్పి వివిధ పాఠశాలల్లోని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు దేశభక్తిని చాటిచేప్పే గాంధీ సినిమాను మంగళవారం మణుగూరు సినిమా థియేటర్‌లలో ప్రత్యేకంగా ఉదయం ఆట ఉచితంగా ప్రదర్శించారు. మణుగూరు తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులను మండలంలోని వివిధ పాఠశాలల నుంచి బస్సులో పట్టణంలోని సినిమా థియేటర్లు సీతారామ,సత్యభాస్కర వద్దకు తరలించి విద్యార్థులందరూ గాంధీ సినిమా తిలకించేలా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం విద్యార్థులను బస్సులలో క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత అధికారులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకలో భాగంగా వివిధ పాఠశాలలోని విద్యార్థులకు ఈ నెల 9వ తేది నుండి 11 వరకు,16 నుండి 21 వరకు మణుగూరులోని రెండు థియేటర్స్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దేశ భక్తిని చాటే గాంధీ సినిమా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప నేత గాంధీజీ అని.. ఆయన మార్గం మనందరికి అనుసరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ,పోలీస్ శాఖ,నోడల్ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులందరికి మంచినీరు, మినలర్ వాటర్ బాటిల్స్‌ను మణుగూరు నవీన్‌బాబు ఆర్మీ ఉచితంగా అందజేశారు. మస్తాన్,రాజేష్,శంకర్,రాబిన్ పాల్గొన్నారు.




## గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా వుండాలి

*అశ్వాపురం,ఆగష్టు09,ప్రభాతవార్త.*

గోదావరి ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాలతో నీటి ప్రవాహం పెరిగి భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రానికి గోదావరి నీటిమట్టం 43అడుగులకు చేరిడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు,బుధవారం మధ్యాహ్నంవరకు 55అడుగులు చేరే అవకాశం వున్నందున గోదావరి పరీవాహక ప్రజలు అప్రమత్తంగా వుండాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు.మండలంలోని అమ్మగారిపల్లి,పాములపల్లి,అమెర్దా,ఆనందాపురం,నెల్లిపాక,నెల్లిపాకబంజర, టేకులగుట్ట,రామచంద్రాపురం మల్లెలమడుగు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని తహశీల్దార్ వి సురేష్‌కుమార్ తెలిపారు.

# దేశభక్తి పెంపొందించే విధంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** దేశభక్తి పెంపొందించే విధంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలు ఎగుర వేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్లు గడిచిన నేపథ్యంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా అమరుల త్యాగాలను పదిహేను రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా నివాళులర్పిస్తూ స్మరించుకోవాలని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇచ్చిన పిలుపులో భాగంగా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికి జాయతీ జెండా అందించే కార్యక్రమం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రారంభించారు.





మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో స్వాతంత్ర్య సమరయోధులు కస్తూరి ఈశ్వరయ్య, ఐదో వార్డులోని రిటైర్ ఆర్మీ ఆఫీసర్ గురువయ్యలను తమ ఇళ్లకు వెళ్లి జాతీయ జెండాను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎందరో మహాత్ముల త్యాగాల ఫలితమే మనం నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, డిఎస్‌పి రమణమూర్తి, తహసిల్దార్ కృష్ణవేణి, సీఐ బానోత్ రాజు, వార్డు కౌన్సిలర్లు సయ్యద్ ఆజాం, యలమందల వీణ, మొగిలి లక్ష్మ, వాంకుడోత్ తార, గిన్నారపు రజిత, టీఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేవ్వరరావు, మనోహర్‌తివారి, ఎల్.కృష్ణ, కుంట నవాబ్, వసంత, సన రాజేష్, రాకేష్, మెరుగు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ఘనంగా నిర్వహించాలి : జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించిందని అందులో భాగంగా సింగరేణి సంస్థ సిబ్బంది అందరికీ జాతీయ జెండా, జెండా కర్రను అందజేసి వారి ఇళ్లపై ఈనెల 13 నుంచి 15 వరకు జెండాలు ఎగురవేసి ప్రదర్శించాలని నిర్ణయించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మంగళవారం తెలిపారు. దేశానికి జాతీయ జెండా గర్వకారణమని, భారతీయులు అదరూ గౌరవించే పతాకం. ఆ నిబద్ధతను శ్రద్ధా శక్తులతో నిర్వహించడం ప్రత్యేక బాధ్యత అన్నారు. జాతీయ దినోత్సవాలు, ప్రభుత్వ వేడుకల్లోనే జాతీయ జెండా ఎగురవేయడం జరుగుతుందని, అయితే జాతీయ జెండాను ఉపయోగించే సందర్భాలు పాటించే పద్దతుల్లో పొరపాట్లు, తప్పులు జరగకుండా జాతీయ జెండా ఎగరవేయడానికి సంబంధించిన ముఖ్యమైన నియమాలను తెలియజేశారు. ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం ప్రతి ఒక్క ఉద్యోగికి జాతీయ జెండా, కర్రతో పాటు జెండా ఎగురవేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఆగస్టు 11న సాయంత్రం 4 గంటలకు సింగరేణి పాఠశాల ఆవరణలో సింగరేణి ఉద్యోగుల, మహిళా కుటుంబాలకు రంగోలి పోటీలు, 13న జేకే కార్మిక వాడల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15న జేసే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహజస్తున్నామని ఆరోజు గనులలో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు సన్మానం, సింగరేణి పాఠశాల మెరిట్ విద్యార్థులకు సత్కారంతో పాటు వివిధ రకాల సాం స్కృతిక కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు జీఎం వెల్లడించారు. కార్యక్రమాలను ఉద్యోగులు, వారి కుటుంబాలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఐక్యంగా ఉంటేనే హక్కులను కాపాడుకోగలం

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల మనగడను ప్రశ్నార్థకంగ మార్చేందుకు కుట్ర చేస్తున్నాయని దీన్ని తిప్పికొట్టేందుకు ఆదివాసీలు అందరు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఆదివాసీ సంఘాలన్ని ఏకతాటి పైకి రావాలని ఆదివాసీ .మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పలు ఆదివాసీ సంఘాల అధ్వర్యంలో కరెటాఫీసు నుంచి కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ నిర వ్యహించారు. కొత్తబస్టాండ్ వద్ద ఉన్న ఆదివాసీ ఆరాద్య ధ్వైవమైన కొమరంభీమ్ విగ్రహనికి పూల మాల వేసి నివాళిలర్పించారు.అనంతరం ఆదివాసీ సంఘాల,పలు పార్టీలకు చెందిన నాయకులు, బ్యాధులు పాల్గొని మట్లాడారు.అడవిని కాపాడుతూ, ఆడవిలో వ్యవసాయం చేసుకుంటు జీవనం



సాగిస్తున్న అడవిబిడ్డలమైన మనల్ని అడవి నుంచి తరిమివేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయన్నారు.దట్టమైన అటవీ ప్రాంతంలో విలువైన ఖనిజసందపై కన్నేసిన కేంద్ర ప్రభుత్వం అడవిలో ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వం ఈరకమైన కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వమేమో పోడు రైతులు స్థానిక పోలీసు,ఫారెస్టు అధికారుల చేత దాడులు చేయిస్తు ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.రాజ్యంగం కలిపించిన ఆదివాసీ చట్టాలను,హక్కులను రెండు ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు.మన జాతిని మనం కాపాడుకునేందుకు ఐక్యంగా ఉంటే సాధ్యమైతుందన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసీల అభివృద్ధిపై చిత్తసుద్ధి ఉంటే ఆదివాసీ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని,ఎస్టీ కోటాలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని,అక్రమంగా ఎస్టీ జాబితాలో చేరిన లంబాడీలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని,ఆదివాసీ విజ్ఞన కేంద్రం ఏర్పాటు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య,పెండకట్ల యాకయ్య,కబ్బాకుల రవి,పూనం సత్య నారయణ, ఈసం కృష్ణ,రామచంద్రు, నారయణ, ధనసరి రామూర్తిలతాపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు చంద్ర అరుణ,వజ్జా సురేష్,

# ఇల్లెందు నుంచి ప్రారంభమైన ఆజాద్ కీ గౌరవ్‌యాత్ర

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆజాద్ కీ గౌరవ్ యాత్ర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో 75 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలనే ఆదేశాల మేరకు ఈ యాత్రను ఇల్లెందు నుంచి ప్రారంభించారు. ఈ యాత్రలో భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది తమ ప్రాణ్యాలను సైతం త్యజించారని అన్నారు. భారత దేశ సంపదను దోచుకెల్లి భారతీయులను బానిసలుగా చూస్తున్న క్రమంలో దేశ భక్తులు బ్రీటీష్ పాలకుల తీరును ఎదురొడ్డి దేశానికి స్వాతంత్ర్యంను సిద్దింప చేశారన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావనిలో అందరం ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

పార్టీలు వేరైనా ప్రజలందరూ ఈ జాతీయ పండుగలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియేల్, మండల అధ్యక్షులు పులి సైదులు, పిసిసి సభ్యులు చీమల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు గుగులోత్ రవికుమార్, డాక్టర్.రామచంద్రనాయక్, జిల్లాకు చెందిన వివిధ నాయకులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**టేకులపల్లి,ఆగస్టు9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌తో పాటు పలు గ్రామాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సిద్దారం , కిష్టారం ,బోడు గ్రామంతోపాటు పలు గ్రామాలల్లో వేరు వేరుగా ఎగురవేశారు. ప్రపంచ ధేశాలన్ని ఆదివాసిల సంరక్షణకు, హక్కుల సాంస్కృతి రక్షణకు కట్టుబడి ఉండాలన్నారు. 1982 సంవత్సరం ఆగస్టు 9న జెనివాలో 6మంది స్వాతంత్ర మానవ హక్కుల నిపుణుల వర్సింగ్ గ్రూపు సమావేశం జరిగిందని, ఆనాటి నుండి ఆదివాసి దినోత్సవంగా గుర్తించారన్నారు. కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ఉపాద్యాక్షులు గుగులోత్ రాంచందర్, సర్పంచులు ఈర్ప లక్ష్మినారాయణ,జబ్బ విజయలక్ష్మి, ఎంపీటీసీ రామకృష్ణ,చింత శాంతకుమారి, నాయకులు ఎట్టి నరసింహరావు, కల్తి వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,రామస్వామి, తాటి మధు, పాయం వెంకట్, ఈసాల రవి, ఎజ్జు భాస్కర్, జయమ్మ, శ్రీరాములు, సుందర్, వీరభద్రం, సోని, రవీందర్, సతీష్, లక్ష్మణ్, పంచాయతీ ప్రజలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో జాతీయ జెండాల పంపిణి

**ఇల్లందురూరల్,,ప్రభాతవార్త:**



దేశ పౌరులందరకి వారి ఇంటిపై జెండాను ఎగురు వేసుకునేందుకు మంగళవారం మండలంలోని 29 పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు,స్థానికి ప్రజాప్రతినిధులు,ఇతర శాఖలకు చెందిన సిబ్బంది,ప్రముఖల సహకారంతో ఇంటింటికి జాతీయ జెండాలను అందజేశారు.వీటిని అందజేస్తు జెండాను ఆవిష్కరించే విదానం,అ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను వారికి తెలియజేశారు.

## ఆదివాసీల ఆరాధ్యుడు కొమరంభీ

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**



అడవి సంరక్షలు సంస్కృతి, సాంప్రాదాయలకు నిలువేత్తు నిదర్శనం ఆదివాసీలేనని వీరి హకు ్కల సాధన,అభివృద్ధి కోసం ఆనాటి పాలకులతో పోరాటం చేసిన కొమరంభీమ్ ఆదివాసీలందరికి ఆరాధ్య ధైవమని జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు.మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగ కొత్తబస్టాండ్ వద్ద ఉన్న కొమరం భీ విగ్రహనికి పూల మాల వేసి నివాళిలర్పించారు.ఆదివాసీలందరు ఐక్యంగ ఉంటే హక్కులను సాధించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,సర్పంచ్ స్వాతి,ముక్తి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహ్రాం వేడుకలు

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**



కులమతాలకు ఆతీతంగ మతసామర్యానికి ప్రతీకగ నిలిచే మొహ్రాం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకుల చివరి రోజు ఊరేగింపుతో ముగింపు పలికారు. మూడు,ఐదు,ఏడు,తొమ్మిది రోజు ల్లో నిప్పులను తొక్కి వారి భక్తిని చాటుకున్నారు. ఉండగ దాదాపు 60 ఏళ్ళుగా 24 ఏరియాలో కొనసాగుతున్న మొహ్రాం వేడుకలకు ఓ ప్రత్యేకత ఉంది. రన్‌హుస్సేన్ అనే పీరిని ఊరేగించే తెల్లవారు జామున నిప్పుల గుండం ముందు మేక పోతును బలిచ్చి సాంప్రదాయం కొనసాగుతుంది. ఈ వేడుకలను చూసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో ఇక్కడకి వచ్చారు.

# ఏజెన్సీ చట్టాలకు సవరణలు ఉపసంహరించాలి



**దమ్మపేట ,ఆగష్టు9 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అటవీహక్కుల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, అవి పూర్తిగా ఆదివాసీల హక్కులను హరించేవిగా ఉన్నాయని డిమాండ్ చేస్తూ ఆదివాసీ వ్యతిరేక దోరణులకు నిరసనగా మంగళవారం సిపిఐ యంయల్ ప్రజా పంధా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడారు. ఆగష్ట్ 9 వతేదీని ఆదివాసీ హక్కుల దినోత్సవంగా ఆదివాసీలు జరుపుకుంటున్నారని తెలిపారు. దీనిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఆదివాసీలకు అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టం,రాజ్యాంగంలో 5 వషెడ్యూల్డ్ ఆదివాసీలకు కొంత ఊరట కలిగించాయి. పోడు భూములకు 2006 అటవీ హక్కుల చట్టంప్రకారం పట్టాలు ఇవ్వకపోగా అటవీశాఖాధికారులు, పోలీస్ శాఖ కలిసి పోడుసాగుదారులపై చేస్తున్న దాడులు,దౌర్జన్యాలతో అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. అడవులను ఆదివాసీలకు అప్పజెప్ప కపోగా, కార్పోరేట్‌లకు కొల్లగొడుతున్నారని ఆదివాసీలను నిరాశా నిస్పృహలకు గురి చేస్తున్నారని ఆవేధన చెందారు.కార్యక్రమంలో జిల్లా నాయకురాలు తోడెం దుర్గమ్మ, పిడియస్ యు రా్రనాయకురాలు సంధ్య, తాటి సత్యం, కోంద్రు లక్ష్మీ, ఆదినారాయణ,సున్నం లక్ష్మీ,గిరి, ముత్యాలు,వెంకటేష్, రాజు ఉన్నారు.

# ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



**అశ్వారావుపేట రూరల్ ప్రభాతవార్త :** 75 వ స్వాతంత్ర్య దినోత్సవ ద్విస్వప్తాహవ వేడుకలలో భాగంగా అశ్వారావుపేట యంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యంపిపి మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి భారతకుటుంభం తమ దేశభక్తిని చాటాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశానుసారం జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జాతీయ జెండా దేశ భక్తికి నిదర్శం గనుక ప్రతి ఒక్కరూ గౌరవించాలని, కించపరిచే విదంగా జెండాను వాడకూడదన్నారు. గత స్వాతంత్ర్య దినోత్సవం వరకు కేవలం ప్రభుత్వ కార్యాలయాలలోనే జాతీయజెండా ఆవిష్కరణ చేయడం మనందరికి తెలిసిందే. ఇప్పుడు దేశం మొత్తం ప్రతి ఇంటిపై జెండా ఆవిష్కరణ చేయడమంటే చూడటానికే రెండు కళ్ళు చాలవన్నారు. కన్నతల్లిని, జాతీయజెండాను అగౌరవపరచకూడదన్నారు. కార్యక్రమంలో సిఐ బి.బాలకృష్ణ,సర్పంచ్ రమ్య, ఈ వో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా మొహర్రం వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 09, ప్రభాతవార్త**

తెలుగు ప్రజలకు పీర్ల ఉత్సవంగా ప్రాచుర్యంలో ఉన్న మొహర్రం ను మండలంలోని ముస్లిం సోదరులుమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇస్లాం మత ప్రకారం మొహర్రం మాసం మొదటిరోజు నుండి నూతన సంవత్సర ప్రారంభంగా వారు పాటిస్తారు. దశాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవహక్కుల కోసం జరిగిన పోరాటమే మొహర్రం అని ఈ పోరాటంలో నేల కొరిగిన వీరులను స్మరించుకుంటూ పది రోజుల పాటు విషాద దినాలుగా పాటిస్తామని మత పెద్దలు తెలియజేశారు. గుండాలు తొక్కి, పీర్లను ఊరేగించి వారికి నివాళులు అర్పిస్తారు. మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో ముస్లిం సోదరుల పీర్ల ఉత్సవంలో శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. తెలంగాణా ప్రభుత్వం ముస్లింల కొరకు అమలు చేస్తున్న పలు పధకాలను తెలియజేస్తూ మతాలకు అతీతంగా ఉత్సవాలను, వేడుకలను అందరూ కలిసి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈయన వెంటమండల తెరాస అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, జడ్పీటిసి లాలమ్మ, యం.పి.టి.సి సీత, వైస్ సర్పంచ్ బసవయ్య, ఉన్నారు.

## విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టాల సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ ఽ ముచ్చర్ల గ్రామంలో న్యూడెమోక్రసీ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేసింది. పార్టీ డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ ప్రజలకు,రైతాంగానికి తీవ్రంగా నష్టం చేసి విద్యుత్ చట్టాల సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే దుర్మార్గ చట్టాలను రద్దు చేసే వరకు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.విద్యుత్ చట్టాల సవరణ పేరుతో రైతాంగం వ్యవసాయ బోర్లకు కరెంట్ మీటర్లు పెట్టి దోచుకునే కుట్రలను మానుకోవాలని హెచ్చరించారు. విద్యుత్ రంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించి, సంస్థను కాపాడాలన్నారు . .రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను భంగం కలిగించే చట్ట సవరణకు వ్యతిరేకంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తూము పిచ్చయ్య, నాయకులు కోలా దర్గయ్య, సోమనబోయిన ఉపేందర్, కోలా వెంకటయ్య,నాగుల్ మీరా,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ జెండా అవిష్కరణ



**అశ్వారావుపేట రూరల్ ,ఆగష్టు9 ప్రభాతవార్త :**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని నారం వారిగూడెం లో ఆదివాసీ జెండాను నాయకులు ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ లు గత కొన్నేళ్ళుగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలందరూ ఐకమత్యంతో హక్కులు సాధనకోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీలు ఎక్కువ సంఖ్యలో హాజర య్యారు. కార్యక్రమానికి గ్రామస్థులు, పాల్గొన్నారు.

## గాంధీ చిత్రాన్ని వీక్షిస్తున్న అధికారులు



**అశ్వారావుపేట రూరల్ ,ఆగష్టు9 ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య వజ్రాత్సోవాలలో భాగంగా జిల్లా కలక్టర్ అనుదీప్ ఆదేశాను సారం విద్యార్థులకు గాంధీ చిత్రాన్ని చూపాలని నిర్దేశించారు.దీనిలో భాగంగా మంగళవారం స్థానిక లక్ష్మీ శ్రీనివాసా థియేటర్ లో మార్నింగ్ షో ను విద్యార్థులకు చూపారు. కార్యక్రమంలో యంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ దేశ నాయకుల చరిత్రను, దేశభక్తిని విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ గాంధీ చిత్రాన్ని ప్రధర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దార్ చల్లా ప్రసాద్, సిఐ బి. బాలకృష్ణ, యంఇవో కృష్ణయ్య, యసై చల్లా అరుణ పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ఐక్య పోరాటాలు

**కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

ఆదివాసీల హక్కులు కాపాడేందుకు ఐక్య పోరాటాలు అవసరమని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ అన్నారు.75ఏళ్ల స్వాతంత్ర్య కాలంలో కూడా అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దులపల్లి ఊటవాగులో ఆదివాసీల పతకాన్ని ఆవిష్కరించారు కామేపల్లి,కారేపల్లి,ఏన్కూరు,పెనుబల్లి, సత్తుపల్లి మండలంలో విస్తృత ప్రచారం చేసిన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం ముక్తి సాంబశివరావు, వజ్జా రామారావు, గొగ్గల బుచ్చిరాములు, ఎట్టి రాములు, ముకేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీ హక్కులసాధనకు ఏకతాటిపై పోరాడాలి



**దమ్మపేట ,ఆగష్టు9 ప్రభాతవార్త :**

ఆదివాసీ హాక్కులను పరిరక్షించుకోవాలంటే ప్రపంచంలోని ఆదివాసీలంతా రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా స్థానిక సోయం గంగులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ జెఏసి మండల అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ ఆద్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలను జరిపారు.ముందుగా మందలపల్లి కూడలిలో ఉన్న అంబేధ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీలకు ప్రధానసమస్యగా ఉన్న పోడుభూముల పట్టాలు అందరికీ అందించాలని,లేని పక్షంలో పోరాటాలు తప్పవన్నారు. అనంతరం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆదివాసీల నాయకులు పాల్గొని ప్రసంగించారు. మండల కేంద్రంలో ఆదివాసీలకోసం కమ్యునిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. పోడుదారులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ విద్యా, ఉద్యోగ, రైతు, మహిళా కమిటీలను ఏర్పాటు చేసుకొని వారి వారి సమస్యలపై ఉద్యమిస్తూ ఉధ్యమస్పూర్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ, కాట్రం స్వామిదొర,తాటి పోతురాజు, పరిష్క మారేష్, కట్టం ఎర్రప్ప,వాడే భద్రం,కొర్సా సాగర్, కుర్సం శ్రీను, మడకం రాజేస్, మడివి దుర్గ,సోయం నాగబాబు, మడకం వెంకటేశ్వర్లు, కాసిన వెంకటేశ్వర్లు, వాసం పోలయ్య, తాటి సూరిబాబు, సున్నం కృష్ణ,వాడే వీరస్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

### నాయకపోడు సేవాసంఘం ఆద్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

**దమ్మపేట ,ఆగష్టు9 ప్రభాతవార్త :**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను నాయకపోడు సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. నాయకపోడు సేవా సంఘం మండల అధ్యక్షుడు రావుల రామకృష్ణ ఆద్వర్యంలో ప్రతి పంచాయితీలో నాయకపోడు ఇంటిపై జెండా ఎగురవేసి ఐక్యత చాటారు. మండలం మొత్తం కలిసి ద్విచక్రవాహనాలపై ర్యాలీ నిర్వహిస్తూ నాయకపోడులను కలిశారు. ప్రదాన కూడలి వద్ద జెండా ఎగురవేసి, ఆదివాసీ హక్కులసాధనకోసం పోరాటాలు జరిపిన నాయకులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల శ్రీనివాసరావు,పాశం వెంకటేశ్వరరావు,యాట్ల ధర్మరాజు, పాశం ప్రసాద్, సిద్దిని చలపతి రావు, బత్తులసాయి, సంఘం నాగేశ్వరరావు,మొగిలి వెంకట్,తోట కుమార్,రాజు.రాఉల స్వామి, రావుల రాముడు ఉన్నారు.

## మహాత్మాగాంధీ చిత్రాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు

**దమ్మపేట ,ఆగష్టు9 ప్రభాతవార్త :**



స్వతంత్ర భారత వజ్రాత్సోవాలలో బాగంగా చీపురుగూడెం విద్యార్థులతో కలిసి మండల అధికారులు మంగళవారం గాంధీజీ చిత్రాన్ని వీక్షించారు. స్థానిక బాలాజీ థియోటర్ నందు పాఠశాల విద్యార్థుల కోసం ఉచితంగా ప్రదర్శించిన చిత్రాన్ని చూసి దేశభక్తి పెంపొందదించుకోవడానికి ఉపయోగపడుతుందని జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు. ముఖ్య మంత్రి ఈ గాంధీజీ చిత్రాన్ని విద్యార్థులందరికి చూపించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 563 సినిమా థియేటర్లలో ఈ సినిమాన ప్రధర్శిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర్యం కోసంపోరాడిన యోధుల జీవితగాధలను కళ్ళకు కట్టినట్లు చూపించి చరిత్రను గుర్తుంచు కునేలా చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ స్వామి, వైస్‌యంపిపి ధారా మల్లిఖార్జునరావు, యంపివో పసుపులేటి కృష్ణ, యంఇవో కీసరి లక్ష్మీ,తదితరులు ఉన్నారు.

# ఆదివాసీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన ఆదివాసీ కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ అన్నారు. సింగరేణి మండలం ఎర్రబోడులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీనేత కొమరమ్ భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం లభించి సంవత్సరాలు దాటుతున్నా ఆదివాసీల జీవనవిధానం మెరుగుపరిచే క్రమంలో ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోలేదన్నారు.



ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ కుటుంబాలు పోడు భూములను నమ్ముకుని జీవనం కొనసాగిస్తుంటే ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు ఆదివాసీల అభివృద్ధికి పేరుకే చట్టాలున్నాయి కానీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు ఇప్పటికీ ఏజెన్సీ ప్రాంతాలలో అనేక గిరిజన కుటుంబాలు పూరిగుడిసెలు, శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలోనే నివసిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలైన ఆదివాసీ కుటుంబాలకు డబుల బెడ్ రూం ఇళ్లతో పాటు ఆవాస ప్రాంతాలలో రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్ఐ వి లక్ష్మయ్య మాజీ ఎంపిటిసి రామారావు, మోకాళ్ల కౌసల్య, పూనెం బాబు, కురసం బిక్షం, పూనెం చిట్టెమ్మ, వసంత నాగరత్నం, అనిల్, తిలక్, నవీన్, పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల ద్వారా విద్యుత్ సమస్య పరిష్కారం : సర్పంచ్ నరేష్

**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మాదారం పంచాయతీ గోవిందుతండా ప్రజలు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోకపోవడంతో పంచాయతీ నిధుల ద్వారా విద్యుత సమస్య పరిష్కరిస్తున్నామని సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ అన్నారు గోవిందు తండాకు చెందిన వార్డు సభ్యులు, గ్రామస్తులు మంగళవారం మాదారం సర్పంచ్‌కు విద్యుత సమస్యపై వినతిపత్రం అందజేసారు స్పందించిన సర్పంచ్ మాట్లాడుతూ గత 40 రోజులుగా



గ్రామంలో లోఓల్టేజీ ట్రాన్స్‌ఫార్మర్ మార్పుతో ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. పంచాయతీ నిధుల నుండి నాలుగు స్తంభాల ఏర్పాటు ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి కోసం లక్షా 2వేల రూపాయలను కేటాయించటం జరిగిందన్నారు. ఈ నిధులను విద్యుత్ శాఖ అధికారుల అకౌంటుకు జమ చేస్తూ చెక్‌ను జారీ చేయడం జరిగిందన్నారు విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కుర్రా శ్రీనివాసరావు, రవి, రమేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు

# అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మైనర్ బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ డిమాండ్ చేసారు మంగళవారం విశ్వనాదపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో మాట్లాడుతూ దుబ్బతండాలో ఇంట్లో ఉన్న బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షిస్తే మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కావన్నారు. దోషులకు శిక్షలు పడినపుడే మరోసారి ఇలాంటి సరఘటనలు జరగకుండా



చూడవచ్చన్నారు మహిళ రక్షణకు ఎన్ని చట్టాలు వచ్చినా నేటి సమాజంలో అభద్రతాభావంలోనే ఉండాల్సిన పరిస్థితులు కనిపించటం విచారకరమన్నారు. సంఘటన జరగగానే కొందరు మధ్యవర్తులు రాజీల పేరుతో న్యాయానికి వెలకట్టటం దురాగ్రమని అన్నారు. మైనర్ బాలిక ఆమె కుటుంబసభ్యులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి, ఐద్వా మండల కార్యదర్శి కె ఉమావతి, ఎస్ దనమ్మ, ఎస్‌కె సుల్తానా, కరపతి సీతమ్మ, పి సునీత, బి సరోజిని, వరలక్ష్మీ, నిర్మల వాణి, అరుణ, నాగమణి పాల్గొన్నారు.

# ధృడ సంకల్పం ఉంటే విజయం సాధ్యం:చీనా



**కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

ప్రతిష్ఠాత్మకమైన ఐఐటి(ఐఎస్ఎం) ధన్బాద్ నందు వెలువడిన ఫలితాల్లో "డిజైన్ ఆఫ్ ఎఫిసియేంట్ టెక్నిక్స్ ఫర్ వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్ బేస్డ్ స్మార్ట్ గ్రిడ్స్"అనే అంశంలో కామేపల్లి మండలం కొత్రతండా కు చెందిన కొర్రా బాల్య, బాజ్జుల 4వ,కుమారుడు కొర్రా చీనా పీహెచ్‌డి పట్టా పొందారు.ఆయన విద్యాభ్యాసం స్వగ్రామం కొత్రతండా నుండి ఐఐటి ధన్బాద్ దాకా సాగింది.కామేపల్లి ప్రాథమిక పాఠశాల నుండి జవహర్ నవోదయ విద్యాలయం, ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్,కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో బిటెక్ పట్టా, ఎన్ఐటీ కాలికట్, కేరళ నుండి 2004-2006 విద్యా సంవత్సరంలో ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్‌లో ఎంటెక్ పట్టా పొంది ప్రస్తుతం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కాకతీయ విశ్వవిద్యాలయం, కొత్తగూడెం లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మే 2010 నుండి పనిచేస్తున్నారు.తల్లిదండ్రులు తమకున్న అర ఎకరంతో పాటు 2ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ తమ 5గురు కొడుకులను చదివించారు.4కొడుకులను ఇంజనీర్లను చేశారు.ప్రస్తుతం డాక్టర్ కొర్రా చీనా బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) మెంబర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఉన్నత్ భారత్ అభియాన్" ప్రోగ్రాం ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఇంతకు ముందు జూన్ 2006 నుండి ఏప్రిల్ 2010 వరకు వరంగల్ లోని కిట్స్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కొత్తగూడెం నందు ఇన్‌చార్జ్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ , సీవిలి మెంటెనెన్స్ ఇన్‌చార్జ్, ఎలక్ట్రికల్ మైంటెనెన్స్ ఇన్‌చార్జ్, జాయింట్‌డైరెక్టర్ బాయ్స్ హాస్టల్, జాయింట్ డైరెక్టర్ గర్ల్స్ హాస్టల్‌గా పనిచేశారు.పాల్వంచ మండలం కొత్త సూరారం గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా 2సంవత్సరాలు అదనపు బాధ్యతలు నిర్వహించారు. చీనా పీహెచ్‌డి పట్టా పొందడం పట్ల ట్రాన్స్‌కో డిఇ కొర్రా హీరాలాల్,కొర్రా రాములు,సర్పంచ్ అజ్మీరా రామదాసు ,ఉపసర్పంచ్ అజ్మీరా అర్జున్,మాజీ సర్పంచ్‌లు కొర్రా ద్వాళి,అజ్మీరా హరి, బన్సీలాల్,అజ్మీరా రమేష్,అజ్మీరా కృష్ణ, నవీన్, భూక్యా లాలు గ్రామస్తులు, గిరిజనులు, యువజనులు,విద్యావంతులు,ప్రజాప్రతినిధులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

## అన్నపూర్ణకు రజిత నివాళులు

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ 13వ వార్డులోని సత్రం బజార్ నివాసి రాయల అన్నపూర్ణమ్మ(85) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మరణించారు. మృతురాలు రాయల అన్నపూర్ణమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల అన్నపూర్ణమ్మ భౌతికకాయాన్ని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావు, తిరుపతయ్య, రమణయ్య, రఘు, శ్రీనివాసరావు, లక్ష్మీ, పద్మ, లింగమ్మ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.




## విశ్వనాథపల్లి విద్యార్థికి జెఇఇలో ఉత్తమ ర్యాంకు

**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**



జెఇఇ మెయిన్స్‌లో సింగరేణి మండలం విశ్వనాథపల్లి విద్యార్థి బానోతు ప్రీతమ్ 449వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. ఖమ్మంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ప్రీతమ్ విశ్వనాథపల్లికి చెందిన బానోతు బాలాజీ పద్మ దంపతుల కుమారుడు. ఉత్తమమైన ఇంజనీర్‌గా ఎదిగి సమాజ అవసరాలను తీర్చే ఆవిష్కరణల రూపకల్పనలు చేయాలనే ఆలోచనను ప్రీతమ్ తెలిపారు. ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## గార్లలో జరిగే కౌన్సిలింగ్ సమావేశానికి హాజరుకావాలి

**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**



డిసిసి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిలింగ్ సమావేశానికి హాజరుకావాలని రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి సత్యవతీ రాథోడ్‌ను ఆహ్వానించినట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షులు తన్నీరు మధుసూధన్ తెలిపారు మండల పరిధిలోని మాదారంలో మాట్లాడుతూ ఈనెల 22న గార్ల మండల కేంద్రంలో జరిగే ఈ సమావేశానికి ఇల్లందు ఎంఎల్ఏ బానోతు హరిప్రియానాయక్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు చెప్పారు.

## ప్రజాసమస్యలను విస్మరించిన పాలక పక్షాలు




**కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బాగం హేమంతరావు అన్నారు సింగరేణి మండలం బాగ్యనగర్ తండాలో స్వర్గీయ గుగులోతు లాలు 34వ వర్ధంతి నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ మంచి నాయకుడ్ని కోల్పోయిందని, పార్టీ ఉన్నతికి లాలు చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. నేడు రాష్ట్రంలో సమస్యలను పరిష్కరించకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించి తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి బ్రహ్మం,యర్రా బాబు, ఏపూరి లతాదేవి, సీతామహాలక్ష్మీ, గుగులోతు రామచంద్రం, మంగు, బావ్‌సింగ్, రవికుమార , హరిసింగ , తురక మల్లేష్ , వెంకటనా రాయణ, చింతల హన్మంతు, సావిత్రి, చందర్‌సింగ్, బాలు, నగేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:**



75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు సందర్భంగా 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించారు. వార్డులోని ప్రతి ఇంటి ముందు ఈ నెల13వ తేది నుండి 15వ తేది వరకు జాతీయ జెండాను ఎగరవేయాలని సునీత తెలిపారు. జెండా ఎగరవేసే విషయంలో కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ ప్రభాకర్, ఆర్‌పి నాగమణి, కోటి, మాదినేని దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బడి పిల్లలతో కలిసి గాంధీజీ సినిమాను వీక్షించిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పట్టణంలోని బాలాజీ థియేటర్‌లో బడి పిల్లల కోసం ఉచితంగా ప్రదర్శింపజేసే నటువంటి గాంధీజీ సినిమాను మంగళవారంపిల్లలతో కలిసి వీక్షించారు అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ పిల్లల్లో దేశ భక్తి పెంపొందించడం కోసం సీఎం కేసీఆర్ ఈ గాంధీజీ చిత్రాన్ని అందరికీ ఉచితంగా తెరపైకి తీసుకురావడం జరిగిందన్నారు. సినీ పరిశ్రమతో కలిసి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సినిఆ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలు ఈ సినిమా చూసి ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. స్వాతంత్రం కోసం పోరాడిన వీరులను ఆదర్శంగా తీసుకోవాలని పిల్లలకు తెలిపారు.

## ప్రజలందరిలో స్వాతంత్ర పోరాట స్ఫూర్తి కలగాలి



*సత్తుపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:*

దేశ భక్తి భావం, పోరాట స్ఫూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విధంగా సమున్నతస్థాయిలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను అడుగడుగునా అంగరంగ వైభవంగా నిర్వహించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆగస్టు 15న జాతీయ జెండాలను ప్రతి ఇంటిపై ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాలను ఆయా వార్డులలోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, ఏసీపీ ఎన్. వెంకటేష్, టౌన్, రూరల్ సీఐలు టి. కరుణాకర్, సీహెచ్. అనూక్, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రముఖులు పసుపులేటి నాగేశ్వరరావు, కూసంపూడి మధుసుధనర్‌రావు, లింగారెడ్డి, నాయుడు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, వీరపేని రాధిక బాబి, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, అంకం రాజు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో జాతీయ జెండాలు పంపిణీ

*వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు సోమవరంలో కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి సమక్షంలో జాతీయ జెండాను పంపిణీ చేశారు. 15వ తేదీ వరకు జాతీయ జెండాను ప్రతి ఇంటి మీద ఎగరవేయాలని కౌన్సిలర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఉప్పల్, బిల్ కలెక్టర్ ప్రభాకర్, గ్రామదీపిక లీల, అంగన్‌వాడీ టీచర్‌లు మైబూబి, సుజాత, ఆశా వర్కర్‌లు హైమావతి, దీప, ఆఆయా ఖాదరమ్మ, కుమారి, వార్డు వర్కర్‌లు దాసు, స్వామిదాసు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌కు 20వేల క్యాష్ అవార్డు

**వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:** వైరా లయన్స్‌క్లబ్‌కు 100 పైగా సభ్యులు నమోదఉ చేసినందుకు నల్గొండలో జరిగిన 320ఈ 13వ జిల్లా ప్రమాణస్వీకారం జరిగిన కార్యక్రమంలో తీసిన డ్రాలో 20వేల క్యాస్ అవార్డు గెలుచుకుంది. ఈ క్యాష్ అవార్డును జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు, ఫాస్ట్ గవర్నర్‌లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, యారాల మోహన్‌రెడ్డి, విడిజి2 యానాల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీస్ నంబూరి మధు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, కెవి.సుబ్బారావు, నూకల వాసు, నూకల ప్రసాదరావు, పెనుగొండ ఉపేంద్రరావు, కాటేపల్లి రామక్రిష్ణ, అబ్బూరి రమేష్, బండారుపల్లి రవి, రంగా రమేష్, సంఘిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వదలని వానలతో నిండుకుండల్లా చెరువులు



*కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త*

గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కల్లూరు మండలంలోని కుంటలు, చెరువులు, డ్యామ్‌లు నిండు కుండల్లా దర్శనమిస్తున్నాయి. వాగులు, వంకలు, అలుగులు పొంగి ప్రవహిస్తూ జల కళను సంతరించుకుంటున్నాయి. వదలని వానలతో గ్రామస్థులు ఇళ్ళకే పరిమితమవుతున్నారు. ఇప్పటికే మండలంలో వేల ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేసి, కలుపు మందు చల్లి పంటలను సాగు చేశారు. ఈ సంవత్సరం వర్షాకాలం మొదట్లోనే వానలు సమృద్ధిగా పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*తల్లాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త*

తల్లాడ మండలం నరసింహారావు పేట గ్రామ శివారులో ఉన్న ఓ కోళ్ల ఫారంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారంతో మంగళవారం తల్లాడ పోలీసులు దాడి చేయగా పేకాట ఆడుతున్న ఒక వ్యక్తి దొరకగా, మరో 5గురు పరారిలో ఉన్నాడు. పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1200 క్యాష్, 4 టూవీలర్స్ స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తల్లాడ ఎస్ ఐ పి సురేష్ తెలిపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుళ్లు బాలాజీ, రామకృష్ణ పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన విఆర్ఎల దీక్షలు



*తల్లాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త*

తల్లాడలో గ్రామ సేవకులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన దీక్ష మంగళవారం 16వ రోజుకు చేరుకుంది. బారీ వర్షాన్నిసైతం లెక్కచేయకుండా విఆర్ఎలు వరుణదేవుడి సాక్షిగా తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తామేమి గొంతెమ్మ కోరికలు కోరటం లేదని ఇచ్చిన హామీలనే అమలు చేయమని 16 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని జిల్లా ఉపాధ్యక్షులు మీర్జా జానీ షరీఫ్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు, నందా నరసింహారావు, షేక్ ఖాదర్, మంకెన హుస్సేన్, షేక్ మొయిద్దీన్, ఎస్‌కె దాదాసాహెబ్, లూర్దు, జెసింత, షేక్ జాన్‌బీ, రాంబాయి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ





*తల్లాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త*

వజ్రోత్సవాలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆవరణలో ఎండివో డి రవీంద్రారెడ్డి, ఎస్ఐ పి సురేష్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి జెండాలను ఆవిష్కరించగా అన్నారుగూడెం, బాలపేట గ్రామాలలో ఎంపిపి దొడ్డా శ్రీను జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఎండివో, ఎస్ఐలు ప్రజాప్రతినిధులు దగ్గుల రఘుపతిరెడ్డి, చల్లా తిరుమలాదేవి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, ఏపివో శ్రీనివాసరావు, పొట్టేటి జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావుతో కలసి తల్లాడ పట్టణంలో జెండాలను పంపిణీ చేసి పండుగ విశిష్టతను వివరించారు ప్రతి ఒక్కరు జెండాను ఇంటిపై అమర్చాలని కోరారు. బస్వాపురంలో సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణ, గోపాలపేటలో సర్పంచ్ నల్లమోతు మోహనరావు, బాలపేటలో కోసూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జెండావిష్కరించి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.




## జాతీయ జెండాల పంపిణి



*పెనుబల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ సంబరాల వేడుకల్లో భాగంగా మండలంలోని 33 గ్రామపంచాయితీల్లో ప్రతి ఇంటికి జాతీయజెండాను పంచాయితీ కార్యదర్శుల ద్వారా పంపిణీ చేయుటకు మంగళవారం పెనుబల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు మండల స్పెషలాఫీసర్ కె. నాగరాజు, మండల తహశీల్దార్, వియం. బంజర్, ఎస్ఐ, సర్పంచ్‌లు, ఎంపిఓ, ఏపిఎం ఐకెపి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు బోనస్ పంపిణి



*పెనుబల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త*

తిరువూరు పాల శీతలీ కేంద్ర పరిధిలోగల మండల పరిధిలోని కుప్పెనకుంట్లలో రూ. 1,47,050/-లు, పాత కుప్పెనకుంట్లలో రూ. 1,43,900/-లు, కొత్త కారాయిగూడెంలో రూ. 1,50,500/-ల చొప్పున సొసైటీల్లోని పాడి రైతులకు మొదటి విడత బోనస్‌ను పంపిణీ చేసినట్లు మేనేజర్ టి. సాంబశివమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చెల్లిస్తున్న ధర, బోనస్, పశువైద్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తిరువూరు పాల శీతల కేంద్రం పరిధిలో గల ఖమ్మం జిల్లా పాడి రైతులకు రూ. 52,75,000/-లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, పాడి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కష్టకాలంలో బోనస్ ఇచ్చినందుకు చైర్మన్ చలసాని ఆంజనేయులుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మొహరం వేడుకలు



*కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి, చెన్నూరు, ముగ్గ వెంకటాపురం, పుల్లయ్య బంజర్ తదితర గ్రామల్లో ముసిం సోదరులు మొహరం వేడుకలను మంగళవారం అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గత 11 రోజులుగా ముస్లిం భక్తులు పీరీలను అలంకరించి, పురవీధులలో ఊరేగింపు చేసి, నిప్పుల గుండాలను తొక్కుతూ, తమ భక్తిని చాటుకుంటూ మొక్కులను తీర్చుకున్నారు. మహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ హుస్సేన్ జీవితంను ఆదర్శంగా తీసుకోవాలని, త్యాగానికి ప్రతీక అయిన మొహరం సంతాప దినాలను ప్రత్యేక పూజలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ రాస్తారోకో

**-వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే శిశువు మృతి -న్యాయం చేయాలంటూ భాదితుల బంధువులు, రాజకీయపార్టీలు డిమాండ్**

***నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:***

హాస్పిటల్‌లో గర్బిణీ కాన్పు సమయంలో శిశువు మృతికి కారణమైన వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలని, భాదిత కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తూ భైరవునిపల్లి గ్రామంకు చెందిన శొంటి కార్తీక్ తన బంధువులు, గ్రామస్తులతో మంగళవారం నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు ఖమ్మం కోదాడ ప్రధాన రహదారి పై భైటాయించి ధర్నా, రాస్తారోకో ఆంధోళన నిర్వహించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలననే శిశువు మృతి చెందిందని వారు ఆరోపించారు. ఇందుకు సంభందించి భాదితురాలు సింధు భర్త కార్తీక్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భైరవునిపల్లి గ్రామంకు చెందిన శొంటి కార్తీక్, తన భార్య సింధుకు పురుటి నొప్పులు రావడంతో గత ఆదివారం మధ్యాహ్నం నేలకొండపల్లిలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకుని వచ్చారు. అయితే, కాన్పుకు సమయం ఉందని చెప్పిన నర్సులు ఇంటికి పంపారు. మళ్ళీ సాయంత్రం నొప్పులు రావడంతో ఖమ్మం హాస్పిటల్‌కు వెళ్ళేందుకు అంబులెన్స్ వాహనం కోసం ఫోన్ చేసారు. చాలా సేపటి వరకు అంబులెన్స్ వాహనం రాకపోవడంతో రాత్రి 10గంటలకు నేలకొండపల్లి హాస్పిటల్‌కు ద్విచక్ర వాహనం పై





గర్బిణీ సింధును తీసుకువచ్చి ఇక్కడి నుంచి 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మంకు తీసుకు వెళ్ళేందుకు ప్రయత్నిస్తుండగా ఇది నార్మల్ డెలివరీ కేసు తాము కాన్పు చేస్తామని నర్సులు చెప్పి హాస్పిటల్‌లోకి తీసుకు వెళ్ళారు. ఈ కాన్పు సమయంలో శిశువును బయటకు తీస్తుండగా ఇబ్బంది ఎదురు కావడంతో మళ్ళీ లోపలికి నెట్టేసి ఖమ్మం తీసుకు వెళ్ళాలని చెప్పారని, దీంతో కార్తీక్ తన భార్యను ఖమ్మం హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళగా అప్పటికే శిశువు మృతి చెందిందని అక్కడి వైద్యులు చెప్పారన్నారు. స్దానిక హాస్పిటల్ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలననేశిశువు మృతి చెందిందని కార్తీక్ ఆరోపిస్తూ తన బంధువులు, గ్రామస్తులతో కల్సి వచ్చి స్దానిక ప్రభుత్వ హాస్పిటల్ ముందు భైటాయించి కొంత సేపు ధర్నా చేసారు. అంతకు ముందు నేలకొండపల్లి హాస్పిటల్ నందు స్దానిక ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, ఇతర వైద్య సిబ్బందితో సంఘటనకు సంభంధించిన విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాన్పు సమయంలో శిశువు ముఖం బాగం బయటకు కన్పిస్తున్నదని, గుండె కొట్టుకుంటుండటంతో ఆక్సిజన్ పెట్టి ఖమ్మం హాస్పిటల్‌కు పంపామని స్దానిక సిహెసి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ చెప్పారు. శిశువు మట్టు, ఉమ్మనీరు తాగి ఉండటం వలన మృతి చెంది ఉండవచ్చునని ఆయన చెప్పారు. కానీ ఇది ముమ్మాటికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యమేనని ఆరోపిస్తూ భాదితుడు కార్తీక్ బంధువులు, గ్రామస్తులు న్యాయం చేయాలంటూ ధర్నా, రాస్తారోకో ఆంధోళన చేపట్టారు. ఈ ఆంధోళనకు వివిద రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ విషయమై స్పందించిన వైద్యవిధాన పరిషత్ ఖమ్మం హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వర రావు బుధవారం నేలకొండపల్లి హాస్పిటల్‌ను సందర్శించి విచారణ జరిపి భాదితులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నా, రాస్తారోకో ఆంధోళనను విరమించుకున్నారు.

# భారత వజ్రోత్సవాలను జయప్రదం చేయండి

***నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:***

ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నేలకొండపల్లి మండలం నందు జరుగనున్న 75 ఏళ్ళ స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విస్వప్తాహ వేడుకలను జయప్రద ం చేయాలని నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో వారు మాట్లాడారు. వజ్రోస్ వాల వేడుకల షెడ్యూల్డ్‌ను వారు విడుదల చేసారు. 8వ తేదీన హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి నందు సిఎం కేసిఆర్ ప్రారంభోత్సవం, 9వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో స్వయం సహాయక గ్రూప్‌ల ద్వారా జాతీయ జండాల పంపిణీ, 10వ తేదీన మండలంలో వనమహోత్సవంను నిర్వహిచటం అందులో భాగంగా అన్ని గ్రామాలలో మొక్కలు నాటాలని వారు చెప్పారు. అలాగే, నేలకొండపల్లి, చెరువుమాధారం, కొత్తకొత్తూరు, కొరట్లగూడెం, కోనాయిగూడెం గ్రామాలలో ఫ్రీడమ్ పార్కులు ఏర్పాటు చేయడం, 11వ తేదీన ఉదయం 6గంటలకు ముజ్జుగూడెం క్రాస్‌రోడ్ నుంచి బౌద్దస్దూపం వరకు జరుగనున్న ఫ్రీడమ్ రన్‌లో యువతీ, యువకులు, ఉద్యోగులు,

ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వారు చెప్పారు. 12వ తేదీన జాతీయ సమైక్యత రక్షా భందన్, 13వ తేదీన అన్ని గ్రామాలలో ర్యాలీలు, మూడు రంగుల బెలూన్‌లు ఎగురవేయడం, 14వ తేదీన జానపద కళాకారుల ప్రదర్శనలు, 15న అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించడం, 16వ తేదీన అన్ని గ్రామాలలో సామూహిక జాతీయ గీతాలాపనలు జరపాలని వారు చెప్పారు. అలాగే, 17వ తేదీన రక్తదాన శిబిరాలు నిర్వహించడం, 18వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో క్రీడల పోటీలు నిర్వహించడం, 19వ తేదీన హాస్పిటల్స్, అనాధ శరణాలయాలలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం, 20వ తేదీన అన్ని గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు



వారు చెప్పారు. 21వ తేదీన అన్ని గ్రామాలలో, మండల స్దాయిలో ప్రత్యేక సమావేశాలు జరపడం, 22న హైదరాబాద్‌లో ముగింపు కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. అంతేకాక, ప్రతి ఇంటి పైన 13వ తేదీ ఉదయం జాతీయ జండా ఎగురవేయడం, 15వ తేదీ సాయంత్రం జాతీయ జండాను తీసి భద్రపర్చడం చేయాలని వారు చెప్పారు. అలాగే, ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నేలకొండపల్లిలోని సాయిబాలాజీ ధీయెటర్ నందు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్దులకు గాంధీ సినిమా చూసేందుకు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. ఈ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ప్రజలు అందరూ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి, ఎంఇవో బివి

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరాలి

***ఖమ్మంరూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త***

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ఈ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్స వేడుకను ఘనంగా నిర్వహించుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం ఉమావేణుగోపాల్ అన్నారు. మంగళవారం పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8 నుండి 22వ తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పా





ట్లు చేశామన్నారు. రెండువారాల పాటు జరిగే ఈ కార్యక్రమాలను అన్ని గ్రామాల ప్రజలు కుల, మత, రాజకీయాలకు అతీతంగా పండుగ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ వై.వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటా త్రివర్ణపతాకం ఈనెల 13, 14, 15 తేదీలలో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్వో సుమ, సి.ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ జెండాను మనందరం గౌరవించాలని జెండాను జాగ్రత్తగా ఉంచుకోవాలని నలపటం, క్రిందపడేయకుండా



జాగ్రత్తలు పాటించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే అవకాశం రావటం మనందరి అదృష్టంగా భావించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ముఖ్యభూమిక పోషించాలనానరు. వజ్రోత్స వాల వేడుకలను విజయవంతం చేయాలన్నారు. 75 వసంతాలకు గుర్తుగా జెండాలను పట్టుకొని 75 ఆకారం వచ్చేలా నిలుచొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ, స్త్రీ నిధి పథకం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ జెండాల పంపిణీ



***నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:***

75 ఏళ్ళ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా మంగళవారం నేలకొండపలి ్ల మండల పరిషత్ కార్యాలయం నందు జాతీయ జండాల పంపిణీ నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిడివో కే.జమలారెడ్డి జాతీయ జండాలను పంపిణీ చేసారు. అనంతరం జాతీయ జండాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపివో శివ, స్దానిక ఎస్సై జి.స్రవంతి, ఇజిఎస్ ఏపివో ఆర్.జునీత, ఏకేపి ఏపిఎం బి.అశోకరాణి, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపలి ్ల గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, చెరువుమాధారం సర్పంచ్ ఈవూరి సుజాత, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ సినిమాను తిలకించిన విద్యార్థినులు



***నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:***

75 ఏళ్ళ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా మంగళవారం సాయిబాలాజీ ధీయెటర్ నందు గాంధీ సినిమాన ుప్రదర్శించారు. స్దానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన 351 మంది విద్యార్దినులు గాంధీ సినిమాను తిలకించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎస్సై జి.స్రవంతి, ఎంఇవో బివి రామాచారీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు:సర్పంచ్

***తిరుమలాయపాలెం ఆగస్టు 9 ప్రభాతవార్త***



దమ్మాయిగూడెం గ్రామపంచాయతీలో కొందరు వ్యక్తులు కావాలని రాజకీయ కుట్రతో దమ్మాయిగూడెం గ్రామ అభివృద్ధి పనులకు అడ్డం కులను సృష్టిస్తున్నారని సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు అన్నారు. గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావటంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు పెంచాయతీ, ఆరోగ్యశాఖ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని సిబ్బంది, ఆశా వర్కర్లు పంచాయతీ సెక్రటరీ గ్రామాల్లో తిరుగుతుండగా అదే గ్రామానికి చెందిన వనపర్తి మధు అనే వ్యక్తి ఇంట్లో నీటి నిల్వలు ఉండటం ద్వారా వాటిని తొలగించే క్రమంలో వెళ్లిన సిబ్బందిపై బూతులు తిడుతూ దాడి చేయడానికి ప్రయత్నించి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు తెలిపారు. కొందరు వ్యక్తులు రాజకీయంగా ఎదుర్కొలేక గ్రామంలోని అభం శుభం తెలియని విద్యార్థులను మద్యానికి బానిస చేసి గ్రామంలో అరాచ కాలు చేస్తున్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అయినా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని గ్రామప్రజలు ఎప్పుడు తన వెంటే ఉంటారని సర్పంచ్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# వజ్రోత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

**- మున్సిపాలిటీలో జాతీయ జెండాల పంపిణీ ప్రారంభం**

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా, కలెక్టర్, ఎస్పీలు**



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*
మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు చేపట్టిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మగళవారం మున్సిపాలిటీలో చేపట్టిన ఇంటింటికీ జెండాలు పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినిత్, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ కార్యక్రమం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

చేపట్టినట్లు చెప్పారు. ఈ తరం వారికి స్వాతంత్ర్య ఫలాలు సాధనలో త్యాగాలు తెలియజేసేందుకు ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. పరాయిదేశ పాలన నుంచి మన దేశానికి విముక్తి కలిగించడంలో ఎందరో మహానుభావులు త్యాగ ఫలాలే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యమని అన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... జిల్లాలో దాదాపు 3.25 లక్షల ఇళ్లకు జాతీయ జెండాలు పంపిణీ చేయనున్నామని, జాతీయ పతాకాలు పంపిణీ చేసేందుకు 481 పంచాయమతీల్లో 2410 టీములు, నాలుగు మున్సిపాలటీల్లో 104 వార్డుల్లో 127 టీములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్, ఆర్డీవోస్వర్ణలత, కమిషనర్ నవీన్, తహసీల్దార్ రామకృష్ణ, కృష్ణప్రసాద్, నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లు సందర్శించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్

*ఖమ్మంక్రైం ఆగస్టు 9 ప్రభాతవార్త*



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఘర్‌ఘర్‌కి తిరంగా (ఇంటింటికి జెండా) పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ ప్రారంభించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజల హృదయాలలో దేశభక్తి భావనను ప్రేరేపించడం, జాతీయ జెండా గురించి అందరిలో అవగాహనను ప్రోత్సహించటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్లలో విద్యార్థులు వీక్షించటానికి మార్నింగ్‌షో గాంధీ సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ థియేటర్లను సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించి సాయింరాం థియేటర్‌లో విద్యార్థులతో కలిసి గాంధీ సినిమా వీక్షించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ అదనపు కలెక్టర్లు మొగలి స్నేహలత, ఎన్.మధుసూదన్ పాల్గొన్నారు.

## గ్రీన్‌భద్రాద్రికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**-ఏఎస్పీ రోహిత్‌రాజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణంలో సీఆర్‌వో కార్యాలయం ఎదుట గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏఎస్పీ రోహిత్‌రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత 10 సంవత్సరాలుగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం నిజంగా అభినందనీయమని, వీరు చేస్తున్న సేవలకు భద్రాచలం పట్టణ పౌరులుగా ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని, అదేవిధంగా మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షుడు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ .. గ్రీన్‌భద్రాద్రి చేస్తున్న మొక్కలు నాటే కార్యక్రమానికి గ్రీన్‌భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రజలు, పర్యావరణ ప్రేమికులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవడం పట్టణ ప్రజలు తమ బాధ్యతగా బావించి మాకు సహకరించాలని కోరారు. గ్రీన్‌భద్రాద్రి గౌరవాధ్యక్షులు జి.శివశంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.వి.నాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, గౌరవాధ్యక్షులు శివశంకర్‌రావు, లయన్ గోళ్ళభూపతిరావు, బోణాల నాగసూర్యనారాయణ, బోగాల శ్రీనివాసరెడ్డి, గాదె మాదవరెడ్డి, రూపా స్కూల్ మునికేశవ్, సిద్దులు మాస్టర్, దూళిపూడి రాంబాబు, రామకృష్ణారెడ్డి, పరిమి సోమశేఖర్, కుంచాల రాజారాం, బిర్రు సుధాకర్, తిరుమలరావు, రాచమళ్ళ రాము, వెంకటేశ్వరరావు, రఘుకుమార్, మల్లెల సత్యనారాయణ, వెంకటరాజు, నర్సింహాచారి, తదితరులున్నారు.

# ఆదివాసీల అభివృద్ధే ప్రభుత్వధ్యేయం

**- ఆదివాసీలకు అన్నివిధాల అండగా ప్రభుత్వం**

**- ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు09:*
ఆదివాసీల అభివృద్ధే ప్రభుత్వధ్యేయమని అన్నివిధాలుగా ఆదివాసీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో భాగంగా మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో ఆదివాసీజెండాను ఆవిష్కరించడంతో పాటు నూతనంగా ఏర్పాటుచేసిన కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అన్నిరకాలుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుచేస్తుందన్నారు. గిరిజన ఆవాసాలన్నింటికి త్రిఫేస్ విద్యుత్ సరఫరా, రోడ్లవసతి కల్పిస్తుందన్నారు. ఏజెన్సీలోని ఆదివాసీ విద్యార్థులకు గురుకులాల ద్వారా నాణ్యమైన విద్య, మంచిభోజన వసతి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నివిధాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వట్టం నారాయణదొర, వట్టం రాంబాబు, ఆలెం కోటి, కనితి బాబూరావు, తాటి భిక్షం, కొమరం లక్ష్మణరావు, చిడెం నాగేశ్వరరావు, రాంబాబు, కాయం తిరుపతమ్మ, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు టీఆర్‌ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబురాన్ని అంటిన సంబురాలు

**-భద్రాచలం ఐటిడిఏలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*
ఇతిహాస, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలను పాటించడంలో నిలువుటద్దం ఆదివాసీలను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి సాంప్రదాయాలు పాటించి ఆదివాసీ తెగ అంతరించిపోకుండా కాపాడుతున్న వారం అవుతామని ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు అన్నారు. మంగళవారం నాడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసీ తెగల గిరిజనుల కోసం పోరాటాలు జరిపిన అమరవీరుల స్థూపాలకు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య, వివిధ ఆదివాసీ తెగల నాయకులు మరియు అధికారులతో కలిసి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించారు. అనంతరం గిరిజనులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ .. అల్లూరి సీతారామరాజు, గంట



మల్లుదొర ఎందరో ఆదివాసీల ప్రాణత్యాగాలు ఫలితంగా ఈ ఆదివాసీ దినోత్సవాన్ని సాధించుకున్నామని, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులు ఇక నుండి సోషల్ కాంట్రాక్ట్ ఎలా ఉండాలని అనే భాగంగా ఈ సంవత్సరం పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. విద్యలో మనం ముందున్నామని, ప్రత్యేకంగా భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయంలోని విద్యావిభాగం ఆదివాసీ గిరిజన పిల్లల విద్య కొరకు ఎంతో కృషి చేస్తుందని, గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు చదువుతోపాటు వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహాలు ఏర్పాటు చేసి పిల్లల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను 10వ తరగతి వరకే చదివించి చదువును మానిపించకుండా పై చదువులు ఇంటర్ డిగ్రీ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ చదివిస్తే తప్పకుండా వారికి ఉద్యోగాలు వస్తాయని, అదేవిధ:గా ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులు ఇంకాపై చదువులు చదివి ఐఏఎస్, ఐపీఎస్ కూడా కావచ్చని, అందుకు ఐటిడిఏ వారికి అన్ని రకాలుగా సహాయ సహాకారలు అందిస్తుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలకు క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి చదువుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఆదివాసీల కుటుంబాలకు వైద్యపరంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని రకాల వైద్యసదుపాయాలు అందేవిధంగా భద్రాచలంలోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి అన్ని సౌకర్యాలు మన ఏరియా ఆసుపత్రిలోనే సమకూర్చామని, అదేవిధంగా గిరిజనులకు గ్రామాలలో పీసా కమిటీ ఏర్పాటు చేశామని, ఈ పీసా కమిటలు గురించి గ్రామంలోని గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఆదివాసీ సంఘాలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గిరిజనులకు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకుని జీవించడానికి ఐటిడిఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన భవనంలో ఆదివాసీ దినోత్సవం సదర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ఎందరో ఆదివాసీ తెగల మహనీయుల పోరాటాలు జరిపి ఆదివాసీ తెగల జీవన విధానాల గురించి అందరికి తెలిసేలా చేసి మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా చరిత్రను మన ముందు ఉంచిన మహనీయులకు మనం చేసుకుని వారి చూపి బాటలో మనందరం ముందకు వెళ్ళినప్పుడు నిజమైన పండుగ జరుపుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆదివాసీ తెగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం కొమ్ము డ్యాన్స్, కోయ డ్యాన్స్, నాయకపోడు తెగ డ్యాన్స్‌లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాఈస తెగ అధ్యక్షులు కృష్ణం దొర, సెక్రటరీ పాయం వీరభద్రం, సర్వేశ్వరరావు, అధికారులు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి రమాదేవీ, ఏసీఎంవో రమణయ్య, ఏవో భీం, మేనేజర్ ఆదినారాయణ, ఏటిడివో నరసింహారావు చలపతి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఉద్యోగులు, ఆదివాసీ తెగ గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.